# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 234, | పేజీలు -12 | మంగళవారం - 01 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## బంగ్లాదేశ్‌లో హిందూ మహిళపై అత్యాచారం..
## రాజకీయ నేత ఫజోర్ అలీ అరెస్ట్!




బంగ్లాదేశ్‌లో 21 ఏళ్ల హిందూ మహిళపై అత్యాచారం

ప్రధాన నిందితుడు, బీఎన్పీ నేత ఫజోర్ అలీ సహా ఐదుగురి అరెస్ట్

ఘటనను వీడియో తీసి ప్రచారం చేసినందుకు అదుపులో మరో ముగ్గురు

## ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి..
## శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!




ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు

పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్

శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

హైదరాబాద్: పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం

## బీహార్ ఎన్నికల్లో పొత్తులపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు

మహాకూటమితో పొత్తుకు సిద్ధమన్న ఒవైసీ




బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య

బీహార్ ఓటర్ల జాబితాపై తీవ్ర అభ్యంతరం




## మీకు కళ్లు కనిపించడం లేదా? రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్

- జవహర్‌నగర్‌లో ఇళ్ల కూల్చివేతలపై ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర విమర్శలు
- బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ నేతల కబ్జాలను కాపాడుతున్నారని ఆరోపణ

## వచ్చే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ

- బీజేపీ అధ్యక్షుడి ఎంపిక.. ముఖ్యమంత్రి పదవిపై బండి సంజయ్ కీలక వ్యాఖ్య
- బీజేపీ ఒక ప్రజాస్వామ్య పార్టీ అని స్పష్టం చేసిన బండి సంజయ్
- అధ్యక్ష పదవికి ఎవరైనా నామినేషన్ వేయొచ్చని వెల్లడి
- అంతిమంగా అధిష్ఠానం నిర్ణయానికే కట్టుబడి ఉండాలని సూచన
- దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శ

హైదరాబాద్: తెలంగాణ భారతీయ జనతా




పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఒక ప్రజాస్వామ్యయుతమైన పార్టీ అని, అయితే అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠానం నిర్ణయమే అంతిమమనిఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్,

# పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన
- సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- ప్రమాదంలో 8 మంది కార్మికులు దుర్మరణం
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు




హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి.

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి
## సీఎం మార్పుపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

- వదంతులను ఖండించకుండా.. నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే
- త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు
- త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులంటూ సంకేతాలు




ఢిల్లీ: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన ఖండించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి,




## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

బీజేపీ సభ్యత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం




## రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారన్న హరీశ్ రావు

13 నెలలుగా భవనాల అద్దె చెల్లించడం లేదని మండిపాటు

విద్యార్థులు చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్నారని ఆవేదన

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను, ముఖ్యంగా గురుకులాలను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకులాల పరిస్థితి నేడు దయనీయంగా మారిందని, ప్రభుత్వ ఉదాసీనత వల్ల లక్షలాది మంది

## రెండు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం




నేడు నెల్లూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో విచారణ

క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులోనూ ప్రశ్నించనున్న పోలీసులు

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అక్రమ టోల్ గేట్ నిర్వహణకు సంబంధించిన కేసులో ఆయన్ను విచారించేందుకు న్యాయస్థానం పోలీసులకు అనుమతి ఇచ్చింది.

# అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిలో క్వాంటం వ్యాలీ: చంద్రబాబు




- అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజాలతో భాగస్వామ్యం
- హైటెక్ సిటీ తరహాలో అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రణాళిక
- ఆగస్టు 15 నుంచి 100% పౌరసేవలు వాట్సప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు
- క్వాంటం వ్యాలీ బాధ్యతలను మంత్రి నారా లోకేశ్‌కు అప్పగించిన ముఖ్యమంత్రి

అమరావతి: అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. దీనిని 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళజాతి సంస్థల ప్రతినిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా మార్చాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

హైటెక్ సిటీ స్ఫూర్తితో ముందుకు

ఈ సందర్భంగా తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

జగన్,చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు




- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల
- కాంగ్రెస్ లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన
- రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు.




## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది మంత్రి నారాయణ

- గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు
- మున్సిపల్ శాఖకు చెందిన రూ.3 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపణ
- రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని వ్యాఖ్య

## బంగ్లాదేశ్‌లో హిందూ మహిళపై అత్యాచారం.. రాజకీయ నేత ఫజోర్ అలీ అరెస్ట్!

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో 21 ఏళ్ల హిందూ మహిళపై స్థానిక రాజకీయ నేత అఘాయిత్యానికి పాల్పడిన ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. ఈ దారుణానికి నిరసనగా రాజధాని ఢాకాలో యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) నేత ఫజోర్ అలీతో సహా మొత్తం ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. కుమిల్లా జిల్లాలోని రామ్‌చంద్రపూర్ పచ్చిట్ట గ్రామానికి చెందిన ఫజోర్ అలీ (38) ఈ నెల 26న రాత్రి 10 గంటల సమయంలో ఓ మహిళ ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డాడు. బాధితురాలి భర్త దుబాయ్‌లో ఉద్యోగం చేస్తుండటంతో, ఆమె తన పిల్లలతో కలిసి 'హరి సేవ' పండుగ కోసం పుట్టింటికి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమె తలుపు తీయడానికి నిరాకరించడంతో నిందితుడు బలవంతంగా లోపలికి ప్రవేశించి అత్యాచారానికి పాల్పడినట్టు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఘటన అనంతరం స్థానికులు ఫజోర్ అలీని పట్టుకుని దేహశుద్ధి చేయగా, వారి నుంచి తప్పించుకుని పారిపోయాడు. బాధితురాలు తర్వాతి రోజున రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో మురాద్‌నగర్ పోలీసులు మహిళలు, చిన్నారుల వేధింపుల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న ఫజోర్ అలీని నిన్న ఉదయం 5 గంటలకు ఢాకాలోని సయదాబాద్ ప్రాంతంలో ప్రత్యేక బృందాలు అరెస్ట్ చేశాయి. ఈ ఘటనను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. వీడియో చిత్రీకరించి, వ్యాప్తి చేసినందుకు మరో ముగ్గురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అమానుష ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 'డైరెక్ట్ యాక్షన్' తీసుకోవాలంటూ నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం అధికారం కోల్పోయినప్పటి నుంచి హిందూ మైనారిటీలపై దాడులు పెరిగాయని స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి.. శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

హైదరాబాద్: పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డ కార్మికుల్లో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు కార్మికులు చనిపోయారని అధికార వర్గాలు తెలిపాయి. పేలుడు తీవ్రతకు రియాక్టర్ ఉన్న షెడ్డు మొత్తం కూలిపోయిందని, ఫ్యాక్టరీలో మంటలు ఎగిసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. దీంతో శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు చిక్కుకుని ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుల్లో పలువురి ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, పరిశ్రమ నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనల కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ లోపల పరిస్థితి భయానకంగా ఉందని, ఎక్కడ చూసినా కార్మికులు పడిపోయి కనిపించారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని చందానగర్, ఇస్నాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు.

## బీహార్ ఎన్నికల్లో పొత్తులపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాకూటమితో పొత్తు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. బీహార్ రాష్ట్ర ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ నేతృత్వంలో ఎన్నికల ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఒవైసీ తెలిపారు. బీజేపీ, ఎన్డీఏలను కట్టడి చేసేందుకు మహాకూటమితో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి క్రియాశీల కార్యకర్తల బలం అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. గతంలో కూడా ఎన్డీఏను నిలువరించడానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే, పొత్తుల విషయంలో మహాకూటమి పార్టీలు ముందుకు రాని పక్షంలో తమ ప్రణాళిక భిన్నంగా ఉంటుందని ఒవైసీ తేల్చిచెప్పారు. పొత్తులు కుదరకపోతే, బీహార్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బీహార్‌లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిబంధనల వల్ల వేలాది మంది నిరుపేదలు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా సీమాంచల్ వంటి ప్రాంతాల్లో వరదల కారణంగా సర్వం కోల్పోయి అనేక కుటుంబాలు వలస వెళ్తుంటాయని అన్నారు. అలాంటి నిరుపేదలను ఓటరుగా నమోదు కావడానికి బర్త్ సర్టిఫికెట్, నివాస ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రుల నివాస పత్రాలు కూడా చూపాలని అడగడం సరికాదని ఆయన అన్నారు. ఈ కఠిన నిబంధనల వల్ల పేదలు తమ ఓటు హక్కుకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మీకు కళ్లు కనిపించడం లేదా? రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్

హైదరాబాద్: నగరంలో 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ల కూల్చివేతలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జవహర్‌నగర్‌లో పర్యటించిన ఆయన, పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జవహర్‌నగర్‌లో బాధితులతో మాట్లాడిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. 30, 60 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునేవాడు ధనవంతుడా లేక నిరుపేదో ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. "చిన్న స్థలాల్లో గూడు కట్టుకుంటున్న వారిపై మీ ప్రతాపం చూపించడం సిగ్గుచేటు. మురు?ల్లారా.. మీకు కళ్లు కనబడటం లేదా?" అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేదల బతుకుల్లో మట్టి కొట్టడం ద్వారా ప్రభుత్వానికి ఏం లభిస్తుందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై ఈటల సంచలన ఆరోపణలు చేశారు. బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఎకరాకు రూ. 50 కోట్ల నుంచి రూ. 100 కోట్లు విలువ చేసే భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఆ అక్రమ కట్టడాలను, కబ్జాలను క్రమబద్ధీకరించేందుకే జీవో నెం.58, 59 తీసుకొచ్చారని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు బడా నేతల కబ్జాలను కాపాడుతూ, మరోవైపు పూరి గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. లంచాలు ఇవ్వని కారణంగానే అధికారులు గద్దల్లా వాలిపోయి పేదల ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని, వారి ఉసురు కచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి వేషాలు మానుకోవాలని, నిరుపేదల విషయంలో తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వచ్చే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ

మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్, నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పార్టీలో ఎవరైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ చివరకు పార్టీ అధిష్ఠానం ఎవరి పేరును ఖరారు చేస్తే వారే బాధ్యతలు స్వీకరిస్తారని బండి సంజయ్ తెలిపారు. "బీజేపీలో ఎవరో చెబితే అధ్యక్షులను నియమించరు. అధిష్ఠానం అధికారికంగా ప్రకటించేంత వరకు వేచి చూడాలి. పార్టీ కార్యకర్తలంతా అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారు" అని ఆయన అన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే బీసీలకు చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రిని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గతంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ మాట తప్పింది. ప్రజలను మోసం చేసింది. మరి ఇప్పుడు బీసీలకు ముఖ్యమంత్రి పదవి లేదా పార్టీ అధ్యక్ష పదవి ఇస్తామని ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా?" అని ఆయన సవాల్ విసిరారు.

## పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

మొదటి పేజి తరువాయి

సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని భయానక వాతావరణం నెలకొంది. ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. వీరిలో ఐదుగురు ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరికొందరు కార్మికులు గాయపడినట్లు సమాచారం.

### సీఎం రేవంత్ రెడ్డి స్పందన

పాశమైలారం పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిలో క్వాంటం వ్యాలీ: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ఐటీ పరిశ్రమ ప్రాముఖ్యతను గుర్తించి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో చర్చించాను. పీపీపీ పద్ధతిలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భవిష్యత్తులో భారత్ అతిపెద్ద ఐటీ హబ్‌గా మారుతుందని నేను అప్పుడే చెప్పాను" అని వివరించారు.




**పాలన, వ్యవసాయంలో క్వాంటం టెక్నాలజీ**

క్వాంటం కంప్యూటింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి వివరిస్తూ, ఇది కేవలం ఒక కంప్యూటర్‌ను తీసుకురావడమే కాదని, దాని ద్వారా పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తామని అన్నారు. "వ్యవసాయంలో నేల తేమ, ఎరువుల వాడకం వంటి అంశాలను పర్యవేక్షించడానికి, ప్రభుత్వ సేవలను వేగంగా ప్రజలకు అందించడానికి క్వాంటం టెక్నాలజీ ఎంతో అవసరం. ఇప్పటికే ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వంద శాతం సేవలను వాట్సప్ ద్వారానే అందించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. సీసీ కెమెరాలు, సెన్సార్ల ద్వారా వచ్చే రియల్ టైమ్ డేటాను విశ్లేషించేందుకు ఈ టెక్నాలజీ కీలకం కానుందని చెప్పారు.

**స్టార్టప్‌లకు, పెట్టుబడులకు ఆహ్వానం**

క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లకు అపార అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బహుళజాతి కంపెనీలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. "పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి టెక్నాలజీయే సరైన మార్గం. హైదరాబాద్‌లో నిర్మించిన హైటెక్ సిటీ వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో 75 శాతం అక్కడి నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ కూడా దేశానికే మార్గదర్శకంగా నిలవాలి" అని ఆకాంక్షించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును విజయవంతం చేసే బాధ్యతను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అప్పగించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్‌తో కలిసి వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌ల స్టాళ్లను పరిశీలించారు.

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి .. సీఎం మార్పుపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, "అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా?" అని అడగగా, "అది అధిష్ఠానం పరిధిలోని అంశం. అధిష్ఠానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్ఠానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్



హుస్సేన్ మాట్లాడుతూ, "వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు" అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు. 2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య 'రొటేషనల్ సీఎం' ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఖర్గే వ్యాఖ్యలతో ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయంపై కేంద్రీకృతమై ఉంది.

## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా




మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నికల పేరుతో నాటకాలు ఆడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్‌గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గత కొంతకాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నేతల వైఖరిపై అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. పలు సందర్భాల్లో ఆయన నాయకత్వంపై పరోక్షంగా విమర్శలు చేశారు. తాజా పరిణామంతో తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడినట్లయింది.

## రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు



మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకులాల పరిస్థితి నేడు దయనీయంగా మారిందని, ప్రభుత్వ ఉదాసీనత వల్ల లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని ఆయన ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలకు ఆహార పదార్థాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఈ ఏడాది జనవరి నుంచి బిల్లులు చెల్లించడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. దీనివల్ల ఇప్పటికే కోడిగుడ్లు, మాంసం, అరటిపండ్ల సరఫరా నిలిచిపోయిందని గుర్తుచేశారు. జులై 1 నుంచి అన్ని రకాల సరఫరాలను నిలిపివేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరిస్తున్నారని, ఇది విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, గత 13 నెలలుగా గురుకుల భవనాలకు సంబంధించిన అద్దె బకాయిలు పేరుకుపోయాయని హరీశ్ రావు తెలిపారు. సుమారు రూ. 450 కోట్లకు పైగా అద్దె చెల్లించకపోవడంతో, పలు ప్రాంతాల్లో భవన యజమానులు పాఠశాలలకు తాళాలు వేయడం మొదలుపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నా, విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్స్, స్కూల్ బ్యాగులు, బూట్లు వంటి కనీస సౌకర్యాలను కూడా ప్రభుత్వం ఇప్పటివరకు అందించలేదని ఆయన మండిపడ్డారు. చిన్నారులు పాత, చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్న దృశ్యాలు తనను కలిచివేశాయని చెప్పారు. కేసీఆర్ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ రెడ్డి పాలనలో ఇలా నిర్వీర్యం కావడం అత్యంత బాధాకరమని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

## రెండు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం



మొదటి పేజి తరువాయి

అక్రమ టోల్ గేట్ నిర్వహణకు సంబంధించిన కేసులో ఆయన్ను విచారించేందుకు న్యాయస్థానం పోలీసులకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో నేడు ఆయనను పోలీసులు విచారించనున్నారు. వివరాల్లోకి వెళితే... కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదైన అక్రమ టోల్ గేట్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో మరింత లోతైన విచారణ జరిపేందుకు, ఆయన్ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, పోలీసుల అభ్యర్థనను అంగీకరిస్తూ కస్టడీకి అనుమతులు మంజూరు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు నేడు కాకాణిని నెల్లూరులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో విచారించనున్నారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ విచారణలో టోల్ గేట్ కేసుకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, కాకాణి గోవర్ధన్ రెడ్డిపై క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలకు సంబంధించిన కేసు కూడా ఉన్న విషయం తెలిసిందే. గతంలో ఆ కేసులో కూడా పోలీసులు ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించారు. ప్రస్తుత విచారణలో టోల్ గేట్ కేసుతో పాటు క్వార్ట్జ్ కేసుకు సంబంధించి కూడా పోలీసులు ఆయన్ను ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది :మంత్రి నారాయణ



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖకు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది



మొదటి పేజి తరువాయి

పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు




అమరావతి: రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

## దళిత యువజన విద్యార్థి సమైక్య నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా పుల్లెంల సందీప్ కుమార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: దళిత యువజన విద్యార్థి సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నల్లగొండ చెందిన పుల్లెంల సందీప్ కుమార్ కు నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పుల్లెంల సందీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘ అభివృద్ధి కోసం పేద దళిత విద్యార్థుల కోసం శక్తి వంచన లేకుండా ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించి నిరంతరం కృషి చేస్తానన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు భరోసా



పెద్దపల్లి,లోకల్ గైడ్,: తమ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగటికి తెచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించలి... సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోయడం జరిగింది...ముందుగా ఐతరాజ్ పల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది...

### ఈ సందర్భంగా మాట్లాడుతూ...

ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## డ్రాపౌట్ బడులపై ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్,లోకల్ గైడ్ : జిల్లాలో డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సర్కారు బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. సమీకృత



జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సోమవారం మండల విద్యా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. జూన్ 06 నుండి 12 వరకు నిర్వహించిన బడిబాట సందర్భంగా నూతనంగా నమోదైన ప్రవేశాల గురించి ఒక్కో మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు విద్యార్థులు ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వ బడులలో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, భర్తీ అయిన టీచర్ల ఖాళీలు, నాణ్యమైన విద్యా బోధన, ఉచితంగా యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు , నోట్ బుక్కులు సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కాగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఈ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైన బడులలో కిచెన్ షెడ్ లు వంటి వాటి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని, నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని అన్నారు . మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని సూచించారు . సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఈఓ అశోక్, ఎంఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీయుత గౌరవ నీయులైన ఎమ్మార్వో శేరిలింగంపల్లి గారికి అక్రమ బోర్ల ద్వారా నడుస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించాలి - నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తమరికి తెలియజేయునది ఏమనగా మక్త మహబూబ్ పేట్ గ్రామం లో అక్రమంగా బోర్లు వేసి నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాము. మక్తా గ్రామంలో కొంతమంది అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ ల ద్వారా నీటిని అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ దర్జాగా నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పొయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని




గతంలో తమ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చామని, తమ సిబ్బంది వారి పై చర్యలు తీసుకోక పోగా వారికీ కొమ్ము కాస్తూ పిర్యాదు చేసిన విషయాన్ని అక్రమధారులకు తెలియజేస్తున్నారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయి. ఇలా అనేక చోట్ల ప్లాంట్ లున్నాయి. బోర్లను తొలిగించి, వాటర్ ప్లాంట్ లు నడిపిస్తున్న వారి ఫై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేధు. ఇప్పుడు కూడా చర్య తీసుకోకపోతే ఉన్నతాదికారుల ద్రుష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల ఫై పిర్యాదు చేస్తామని. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని తమరికి తెలియజేస్తున్నాము.

# ఎస్సెస్సీ టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ : గత పదవ తరగతి 2024 - 25 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను సోమవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదివరకటితో పోలిస్తే ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత ఎంతో మెరుగుపడిందని అన్నారు . ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల నిర్వహణ



మెరుగయ్యేలా మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు . తమ సొంత ఇంటిని తీర్చిదిద్దుకునే విధంగానే సర్కారీ బడులలో ప్రమాణాలు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తోందని తెలిపారు . దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు.

చక్కగా పనిచేసే వారిని తప్పనిసరిగా ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరు తమ విధులకు పూర్తి న్యాయం చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ విద్యా, క్రీడ, పర్యాటక రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో సౌకర్యాలు, విద్యా బోధన మెరుగుపడేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు సైతం ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో సీఎం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇదివరకటి రెండు సంవత్సరాలలో పోలిస్తే, ఈసారి పదవ తరగతిలో జిల్లాలో సగటు ఉత్తీర్ణత మెరుగుపడిందని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే నాణ్యమైన విద్యా బోధనపై దృష్టిని కేంద్రీకరించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులకు క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వసతుల కొరత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎస్సెస్సీలో మెరుగైన ఫలితాల సాధన, అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. ఎస్సెస్సీలో 586 మార్కులు సాధించిన డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట రక్షితను అభినందిస్తూ ముఖ్య అతిథులు సత్కరించారు. అలాగే, 584 మార్కులు సాధించిన ఓరగంటి గంగాగోపాల్, గట్టు షైనీ, 582 మార్కులు పొందిన ఎస్.దీప్తి, డి.వైశాలి, 579 మార్కులు సాధించిన వై.కీర్తన, 577 మార్కులు సాధించిన అలేఖ్య, వై.గ్రీష్మ, జంగిటి అక్షరలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పల్లికొండ, డొంకేశ్వర్, రాంపూర్, మెండోరా, అమ్రాద్, చౌట్పల్లి, జక్రాన్పల్లి, మోస్రా, కల్లెడి, రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా సత్కరించారు. ప్రభుత్వ బడులలో అత్యధికంగా విద్యార్థులను చేర్పించిన బోర్గం(పి) హైస్కూల్, బోధన్ రాకాసిపేట్ బాలికల ఉన్నత పాఠశాల, చిట్టాపూర్ ప్రైమరీ స్కూల్, తుంపల్లి ప్రైమరీ స్కూల్, ఫులాంగ్ బాలుర ఉచ్చతర ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎంలను కూడా సత్కరించారు. సోమవారం నాటితో పదవీ విరమణ చేసిన ముగ్గురు ఎంఈఓలు, ముగ్గురు హెచ్.ఎం లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, ఎం.ఈ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గజిటెడ్ హెచ్.ఎంలు, కాంప్లెక్ హెచ్.ఎంలు, ఎంఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాదాయ అభివృద్ధికి కృషి. గుట్ట పైకి రెండవ దారి కూడా తీసుకువస్తాం.

కళ్యాణ మండపం కూడా విస్తరిస్తాం.
పార్కింగ్ కోసం స్థలం కేటాయిస్తాం.
దేవాదాయ, ధర్మాదాయ శాఖ ముఖ్య
కార్యదర్శి శైలజ రామయ్యర్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: దేవాలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్య ర్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లడించారు. సోమవారం నకిరేకల్ నియోజకవర్గంనార్కెట్పల్లి మండలంలోని శ్రీ శ్రీ పార్వతి జడల



రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూమంచి ఆదాయం ఉన్న దేవాలయాల్లో ఇది ఒకటిఅన్నారు . నిరంతరం భక్తులు పెరుగుతూ వస్తున్నారు.భక్తులకు వసతుల కోసం నేడు రివ్యూ పెట్టాంఅన్నారు.భక్తులు రాత్రి నిద్ర పోవడం కోసం వసతులు కల్పనకు కృషి చేస్తాం అన్నారు.గుట్ట పైకి రెండవ దారి కూడ తీసుకవస్తాం అన్నారు.కల్యాణ మండపం కూడ విస్తరిస్తాం అన్నారు పార్కింగ్ కోసం స్థలం కేటాయిస్తాం అన్నారు.కోనేరుని కూడ పూర్తి స్థాయిలో నిర్మాణం చేస్తాం అన్నారు.క్యూ లైన్ సిస్టం ఏర్పాటు చేస్తాం అన్నారు.కుంభాభిషేకం త్వరలో చేపడుతాంఅన్నారు.భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని అని విధాలుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు.స్వామి వారి ఆశీస్సులతో అన్ని అభివృద్ధి పనులు దిగ్విజయం కావాలని కోరుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ధర్మాదాయ శాఖ అడ్వైజర్ గోవిందా హరి. దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరామ్. ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో జాతీయ గణాంక దినోత్సవం -ముఖ్య అతిథిగా హాజరై 'గణాంక ఆలోచన'పై ఉపన్యసించిన డాక్టర్ సీ.ఆర్.రావు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంక విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణాంక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణాంకాల పితామహుడిగా పరిగణించబడే దార్శనికుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ జయంతిని పురస్కరించుకుని దీనిని ఏర్పాటు చేశారు. '75 సంవత్సరాల జాతీయ నమూనా సర్వే' ఇతివృత్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమా నికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ చిల్లరిగే రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై 'గణాంక ఆలోచన' అనే అంశంపై ఆన్ లైన్ ఉపన్యాసం ఇచ్చారు. వాస్తవ ప్రపంచ అనిశ్చితులు, సంక్లిష్టతలను పరిష్కరించడం లో గణాంక విధానాల కీలక పాత్రను ఆయన ప్రస్తావించా రు. సంభవించబోయే అస్పష్టత, అప్పటికే ఉన్న అస్పష్టత వంటి వివిధ రకాల అనిశ్చితుల గురించి ప్రొఫెసర్ రావు విశదీకరించారు. సైద్ధాంతికపరంగా, ఆచరణాత్మకంగా నిర్ణయాలు తీసుకోవడంలో గణాంక ఉజ్జాయింపులు ఎలా సహాయ పడతాయో వివరించారు.




సంక్లిష్టమైన గణాంక సవాళ్లను పరిష్కరించడంలో హైబ్రిడ్ పద్ధతుల విలువను కూడా ఆయన ప్రస్తావించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిని పరిచయం చేయడంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, డాక్టర్ అనిల్ కుమార్ వందన సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, విద్యార్థి సమన్వయకర్తలు ఎం.సహస్రదీప, జి.సుష్మిక, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రాజకీయాలకు ఆతీతంగా సంక్షేమ పథకాలను అందించాలి

-వర్షాకాలంలో ప్రజల సీజనల్ సమస్యలను పరిష్కరించాలి-
శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు
వినతి పత్రం-అందజేసిన ఏంసిపిఐ(యు) నాయకులు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి మండలంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.ఏం సిపిఐ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు నివాస స్థలాల పట్టాలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఫలితం శూన్యమన్నారు. వందలాదిమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పెన్షన్లకు అర్హులై ఉన్న దరఖాస్తులు చేసుకున్న మంజూరీ చేయకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అనేక కాలనీలు సరైన డ్రైనేజీ లేక వరద నీటితో బురద పేరుకొని ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని పేదల కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేక దోమలు, ఈగలు, క్రిమి కీటకాలతో అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్న కనీసం వైద్య శిబిరాలు సైతం ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పాలకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాల కతీతంగా అర్హులైన ప్రజలందరికీ వర్తింప చేయాలని, కాకుంటే ప్రజల ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి శివాని, ఏండి సుల్తాన బేగం, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ పిఎం బీమా చేయించాలి

సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలి
మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ స్కూల్ లో చేర్పించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్: లోకల్ గైడ్: పీఎంజెజెబివై, ఎస్.బి.వై, ఏ.పీ.వై వంటి బ్యాంకు ఖాతాదారుల బీమా పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అందరికీ బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను, జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్న పీఎం బీమా యోజన పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. 17 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హత ఉన్న ఈ ప్రీమియం వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో బ్యాంకర్ల సహకారంతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. వారందరూ పీఎం జేజేబివై బీమా చేసేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి సూరజ్ ఘర్ ముక్త్ బిజిలీ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రెవిన్యూ గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఎంపికైన గ్రామానికి కోటి రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికి, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు ఎంపీడీవోలు, ఎంపీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో తప్పనిసరిగా ఈ కమిటీలను ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులందరికీ నోటీసులు జారీ చేసి పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడిని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం, ధర్నా



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్,: భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ టిఆర్ఎస్ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారికి నచ్చిన వారికి, డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై, రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న నాయకులపై 3,4 రోజులు అవుతున్న ఈరోజు వరకు కూడా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇనుము, ఉచిత ఇసుక ఇస్తామని మంత్రులు తెలియజేశారని ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లు మొదలైనప్పటికీ ఎక్కడ కూడా వారికి ఇవి అందడం లేదన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు జాయింట్ కలెక్టర్ కి ఇందిరమ్మ ఇండ్ల లలో జరిగిన అవినీతిని విచారించి పేద ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఇందిరమ్మ కమిటీ లను రద్దుచేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారుల నిర్ణయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు నువ్వుల సత్యనారాయణ, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, అందె శంకర్, కుశంగల రాజు, కడారి వినోద్, ఖాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, శ్రీనివాస్, కాజం, నెలకొండ శివకుమార్, సుభాష్, అంజద్, పెంట నితీష్, నాగారం సూరజ్, యాస సంతోష్, సైదులు, ఇస్మాయిల్, ముజీబ్, అమీర్, ఇండ్ల శ్రీను, శాగంటి నరసింహ, గుర్రాల శ్రీశైలం పాల్గొన్నారు.

# అక్రమ బోర్ల ద్వారా నడుస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించాలి

-నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మక్త మహబూబ్ పేట్ గ్రామంలో అక్రమంగా బోర్లు వేసి నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాల నీ కోరుతున్నారు. మక్తా గ్రామంలో కొంతమంది అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ ల ద్వారా



నీటిని అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ దర్జాగా నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండిపోయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని గతంలో తమ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చామని, తమ సిబ్బంది వారి పై చర్యలు తీసుకోక పోగా వారికీ కొమ్ము కాస్తూ పిర్యాదు చేసిన విషయాన్ని అక్రమధారులకు తెలియజేస్తున్నారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయి. ఇలా అనేక చోట్ల ప్లాంట్ లున్నాయి. బోర్లను తొలిగించి, వాటర్ ప్లాంట్ లు నడిపిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పుడు కూడా చర్య తీసుకోకపోతే ఉన్నతాదికారుల ద్రుష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని తమరికి తెలియజేస్తున్నాము.

# ఉద్యోగ విరమణ అనంతరం ప్రజా సేవలో గడపాలి సిఐటియు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్,: ఆర్టీసీ డ్రైవర్ గా గత 32 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన రావుల నరసింహ ఇకనుండి ప్రజాసేవలో గడపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య లు కోరారు సోమవారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన సభలో వారు మాట్లాడుతూ కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలో జన్మించి ఆర్టీసీలో డ్రైవర్ గా నియామకం పొందిన రావుల నరసింహ ఆర్టీసీ పరిరక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో ఉత్సాహంగా పాటలు పాడుతూ పాల్గొన్నారని అన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో గడపాలని అన్నారు కామ్రేడ్ రావుల నరసింహ కు ఉద్యోగానికి మాత్రమే విరమణ అని ఉద్యమాలకు కాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే ప్రజా పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీలో నూతన పిఆర్సి పెండింగ్ డీఏలు పని ఒత్తిడి తగ్గింపు కోసం జరుగుతున్న పోరాటాలలో ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి, రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, ఉపాధ్యక్షులు కే శ్యాంసుందర్, డిపో కార్యదర్శి మహమ్మద్ గులాం రసూల్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, కోట్ల అశోక్ రెడ్డి, రావుల నరసింహ భార్య భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోను సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తున్నాం, సోమవారం వరంగల్ పశ్చిమనియోజకవర్గం,ఆర్థిక సంక్షోభం, అస్థిరతల మధ్య కూడా సంక్షేమ పథకాలను నిలకడగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 800 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ గుండు సుధారాణి , నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత పాలకుల భాధ్యతాహీన పాలన వల్ల ఆర్థికంగా దెబ్బతిన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మాత్రం తడబడలేదు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి పేద కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 ఇళ్లను కేటాయించగా, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కఠినమైనదై ఉన్నా ఇప్పటివరకు 2,000 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. మిగిలిన అర్హులు తమ వివరాలతో ప్రజాప్రతినిధులను లేదా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, గతంలో ఎన్నో దఫాలుగా చేసిన ప్రయత్నాలు ఫలించినందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ద్వారా తమ కుటుంబానికి గౌరవభరితమైన జీవితం ప్రారంభమవుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు,లబ్ధిదారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం మార్కెట్ ప్రకారం అభివృద్ధి చేస్తాం రాష్ట్ర దేవాదాయ చేనేత జవుల శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్,: నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలంలో ఉన్న చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం ఆమె చెరువు గట్టు లో ఉన్న శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి ,ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఛాంబర్ లో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ముందుగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు దేవాలయానికి సంబంధించి 44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా,కింద 90 ఎకరాల స్థలం ఉందని,ప్రస్తుతం దేవాలయ నిధులు 24 కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని, రెండు కిలోల 640 గ్రాముల బంగారు ,241 కిలోల వెండి ఉన్నట్టు వివరించారు.దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను, ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు, భవిష్యత్తులో





దేవాలయ, భక్తుల అవసరాలు, తదితర వాటిపై వివరించారు. తర్వాత ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి మహత్యం, దర్శనానికి ఇతర జిల్లాల నుండి ,ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు, ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20, 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయం పై సమీక్షించారు.ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన అన్ని రకాల అస్తవ్యస్త నిర్మాణాలనుంటిని వెంటనే నిలిపివేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, సాధ్యమైనంత త్వరగా కుంభాభిషేకం జరిపించాలని, ఇందుకు స్థపతి తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు దేవాలయ పరిసరాలన్నింటినీ పర్యటించి పనికొచ్చే నిర్మాణాలు కొనసాగించడం, పనికి రానివాటినన్నింటిని వెంటనే ఆపేయడం చేయాలన్నారు. భక్తుల వసతికి డార్మెటరీ నిర్మాణాన్ని చేపట్టాలని, గుట్టపైన ,కింద వాహనాలు ఆపేందుకు పార్కింగ్ అభివృద్ధి చేయాలని, ప్రణాళిక ప్రకారం స్థపతి సూచనలు,సలహాల మేరకు టాయిలెట్లు నిర్మించాలని, గిరిప్రదక్షిణకు ప్రణాళిక రూపొందించాలని, కళ్యాణ మండపం విస్తరించడానికి, అలాగే గుట్ట పైకి వెళ్ళడానికి, ముఖ్యంగా మూడు గుండ్ల వద్దకు వెళ్లేందుకు నడకదారి ప్రణాళిక రూపొందించాలని, శాస్త్రీయ పద్ధతిలో క్యూలైన్ల నిర్మాణం చేపట్టాలని, వాహన మండపం, గోశాల, ప్రస్తుతం ఉన్న నడకదారికి మరమ్మతు, సీసీ కెమెరాల పెంచడం, దేవాలయ భూమికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం, చెరువు, కోనేరు అభివృద్ధి కి అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ ఓ పోస్ట్ గ్రేడ్ పెంచడం, దేవాలయానికి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయాన్ని, ఖర్చులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదివరకు మంజూరు చేసిన 12 కోట్ల రూపాయల పనులను ఆమె సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని నాలుగైదు పెద్ద దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సైతం రూపొందించినట్లు తెలిపారు .అదే విధంగా జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తామని ,ఇకపై చేపట్టే అన్ని పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారమే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంపై ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తారని, ఇక్కడ సరైన వసతులు లేనందున ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేదని, అస్తవ్యస్త నిర్మాణాలు ఉన్నాయని, అమావాస్య రోజు సుమారు 60000 మంది ఇక్కడ నిద్ర చేస్తారని, వారికి టాయిలెట్ సౌకర్యాలు ,గుట్టపై నుండి కిందికి దిగేందుకు ప్రత్యేక రహదారి, గిరిప్రదక్షిణ, కళ్యాణ మండపం విస్తరణ, క్యూ లైన్ ల ఆధునికీకరణ, కోనేరు ,చెరువు అభివృద్ధికి,3 గుండ్ల వద్దకు వెళ్లేందుకు నూతన సాంకేతిక తో దారి ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని సరైన విధంగా వినియోగించుకునే ఏర్పాటు ,వాహన మండపం, మెట్ల దారి విస్తరణ, కాటేజీల నిర్మాణం, తదితర వాటిపై సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ చెరువుగట్టుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ఒక శాస్త్రియ పద్ధతిలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెరువుగట్టు సమీపంలో హరిత హోటల్ మంజూరు చేసిందని, అయితే స్థలానికి సంబంధించి ఎస్ సి సంక్షేమ శాఖ నుండి క్లీరెన్సు రావాల్సి ఉందని, అలాగే పార్కింగ్ అతి ముఖ్యమని, కళ్యాణ సమయంలో ఒకరిపై ఒకరు పడి తోసుకోకుండా ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవింద హళ్లి మాట్లాడుతూ నల్గొండ వద్ద ఉన్న చెరువుగట్టు అతి పురాతమైన దేవాలయాలలో రెండవదని, ఒకటి చిత్తూరు జిల్లా గుడిమల్ల లో ఉందని, ఈ క్షేత్రం 108 వ పరశురామ క్షేత్రంగా నిలుస్తున్నదని,చెరువుగట్టు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సి ఉందని ,యాదగిరిగుట్టలో నరసింహ స్వామి, చెరువుగట్టులో పరమేశ్వర స్వామి గుర్తుకొచ్చేలా అభివృద్ధి చేపట్టాలని, వచ్చే పరుశురామ జయంతి నాటికి దేవాలయంలో ఏదైనా విశేషమైన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి, పునర్వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టనున్న చర్యలపై వివరించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను అభివృద్ధి చేసినట్లుగానే చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎండోమెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు కళ్యాణ మండపం, కోనేరు, మెట్ల దారి, కాలభైరవ, ఆంజనేయస్వామి దేవాలయ దర్శనం పాటు, పరిసరాలను పరిశీలించారు. స్థపతి వళ్లీనాయగం, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, దేవాదాయ శాఖ ఎస్ ఈ ఓంప్రకాష్, ఈఈ శ్రీనివాస శర్మ, స్థానిక అధికారులు, తదితరులు ఈ సమీక్షయ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు..నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివంగత ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చేతివాటం ప్రదర్శించిన దుండగులు...పోలీస్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటెశ్వర్ బైపాస్ రోడ్డు చౌరస్తాలో దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జాతీయ హోం శాఖ మాత్యులు అమిత్ షా చేతుల మీదుగా చేసిన విషయం తెలిసిందే... అయితే అక్కడికి డిఎస్ అభిమానులు కార్యకర్తలు వచ్చిన విషయం తెలిసిందే.. అయితే అదే అదునుగా భావించిన దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు..అయితే నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు దాంట్లో ఇద్దరు ఉపాధ్యాయుల బంగారు చైన్ మరియు రియల్ ఎస్టేట్ చేసే వ్యక్తి మెడలో నుండి మూడు బంగారు చైన్లు అపహరించారు... ఒక్కో బంగారు గొలుసు 18 గ్రాములు మరియు 12 గ్రాములు మరియు 15 గ్రాముల విలువచేసే బంగారు చైన్ లు పోయినట్టు బాధితులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.. అయితే సంఘటన జరిగిన స్థలంలో సీసీ కెమెరాల కలెక్షన్లు ఊడిపోయాయో





లేదా ఎవరైనా కట్ చేసారా లేదా అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.. ఏదేమైనా నిన్నటి కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా కార్యక్రమం ప్రశాంతంగా జరగడం పట్ల జిల్లా పోలీసు బాస్ మరియు పోలీసు అధికారులు సహకరించిన ప్రజలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేసిన విషయం తెలిసిందే... కానీ పోయిన ఈ గోల్డ్ చైన్లు మరియు సీసీ కెమెరాల విషయంపై పోలీస్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో బాధితులు వేచి చూస్తున్నారు..

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.... రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం మండలంలోని నంది మేడారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి



ధర్మారం,లోకల్ గైడ్,: అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఏసిడిపి నిధులు సరిపోని పక్షంలో నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కలెక్టరేట్ నిధుల నుంచి 3 కోట్ల కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. కోటి 30 లక్షల రూపాయలను నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు. నంది మేడారం గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపు కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. 80 లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్లు వేసుకున్నామని, మేడారం నుంచి కట్కెనపల్లి, కోర్టు వరకు సీసీ రోడ్డు పనులు నెల రోజులలో మంజూరు చేస్తామని అన్నారు. నంది మేడారం గ్రామంలో అర్హులైన 80 మంది నిరుపేదలకు మొదటి విడత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్న తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల ద్వారా బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ కు అద్దె కు పెట్టడం జరిగిందని, దీనివల్ల ప్రతి నెల 46 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లింగమూర్తి, ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.... అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,లోకల్ గైడ్,: ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.... అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపలిలోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 67 దరఖాస్తుల స్వీకరణ



గద్వాల, లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 67 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఆర్ &బి ఇ ఇ గా మోహన్



కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి రోడ్లు భవనాలు శాఖ (ఆర్&బి)ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇ ఇ ) గా పి .మోహన్ సోమవారం బాధ్యతల స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కె. రవి శంకర్ నుంచి ఈ మేరకు అయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రోడ్ల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని మోహన్ పేర్కొన్నారు. ఆర్ %డ% బి శాఖ అధికారులు, సిబ్బంది నూతనంగా ఇ ఇ గా బాధ్యతలు చేపట్టిన పి . మోహన్‌కు అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి పూల బొక్కే అందించారు

# అర్హులైన ప్రతి పేదలకు సంక్షేమ పథకాలు అమలు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటి పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణి చేస్తాం.. ఆనాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చిట్యాల కేంద్రం లో ఈ ఇండ్లను కట్టిచ్చినం.. పోయినఎమ్మెల్యే కు వీటిని లబ్ధిదారులకు పంపిణి చేయటం చేతకాలే అన్నారు.ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిఅయన




అనుమతి తోలబ్ధిదారులను ఎంపిక చేసి ప్యాచ్ వర్క్ కింద ఆ ఇంటికి ఎంత ఖర్చు వస్తాదో ఆ యాజమానికి ఇవ్వడం జరుగుతుంది..!!ఈ ఇండ్లకు రవాణా సదుపాయాలు,,సబ్ రోడ్డు, కంపోండ్ వాల్ ని నిర్మాణం చేస్తాం అన్నారు .త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లలను పంపిణీ చేస్తాం అన్నారు..ఇవి కాకుండా సోంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా మంజూరు చేస్తాం అన్నారు .ఈ ప్రభుత్వం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందనీ చెప్పారు...పట్టణంలో ప్రతి పేదవారికి ఇండ్లలను అందిస్తాం..ఎవ్వరు అధైర్య పడవొద్దుఅన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలిజిల్లా కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూలు మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...ఏఐఎస్ఎఫ్ రఘురాం డిమాండ్...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్)అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ స్కూల్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురాం అంజలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నారాయణ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. దాంట్లో భాగంగానే నిజామాబాద్ నగరంలోని నారాయణ స్కూల్ ముందట ధర్నా నిర్వహిస్తూ నారాయణ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లేక్క రక్తం పిలుస్తూ వేల కొద్ది రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. అదే కాకుండా స్టేషనరీ పేరు తో ఒక విద్యార్థి దగ్గర 21 వేల రూపాయలు వసూలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది వెంటనే దీని పైన విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని దాంతోపాటు ఫీజు నియంత్రణ చట్టం అమలు అయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు డిమాండ్ చేశారు. తక్షణమే నారాయణ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు ఇస్తామని అన్నారు. ఈ దర్న కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, నాయకులు నవీన్ కృష్ణ ,టోకు,లక్ష్మణ్ ,రమేష్,దినేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్ గారు.

## శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండం లోకల్ గైడ్ : రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మంచినీరు, డ్రైనేజీ సమస్యలు తెలెత్తకుండా చర్యలు -కార్పొరేటర్ రాగం..నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో, బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. పాపిరెడ్డి నగర్, హెచ్ఏఎల్ కాలనీ, పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అందుకు జిఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి, పాపిరెడ్డి నగర అధ్యక్షులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశురామ్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, కుమార్, సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన

**-మృతులకు కోటి రూపాయల పరిహారం, ఉద్యోగం కల్పించాలి**

**-ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి-తూతు మంత్రంగా ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు -గాయపడ్డ వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి-అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించిన-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గం లో యాజమాన్యం నిర్లక్ష్యం, ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల తూతూ మంత్రంగా చేపట్టే తనిఖీల మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన చోటు చేసుకుందని. పేలుడులో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పఠాన్ చేరు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డిఐజి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకాజ్ తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత 30 సంవత్సరాలుగా పరిశ్రమ నడిపిస్తున్న సిగాచి యాజమాన్యం ఎప్పుడు కూడా కార్మికుల భద్రత కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో మృతి చెందారని తెలిపారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పరిశ్రమల తనిఖీల విభాగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రమాద సంఘటన జరిగినప్పటికిని యాజమాన్యం గుణపాఠం నేర్చుకోకుండా తిరిగి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పరిశ్రమలు నడిపిస్తూ కార్మికుల పాలిట యమపాశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, ఘటనకు కారకులైన యాజమాన్యం, నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ విభాగం అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఎన్నికల నియమాలుకి విరుద్ధంగా రూ., 70 కోట్లు ఖర్చు

## వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో తన సతీమణి కొండా సురేఖను గెలిపించానని భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ఎన్నికల కమిషన్, కొండ సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వరంగల్ ఓసిటీ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు ఆదివారం వరంగల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురళీధర్ రావు తన భార్య కొండా సురేఖ గెలుపు కొరకు 16 ఎకరాలు భూమి అమ్మి 70 కోట్లు ఖర్చు చేశానని సమావేశంలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం, తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ. 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని, కొండా మురళి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు సమర్పిస్తానని చెప్పారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు. అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండ సురేఖ, నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లా గణాంకాల పుస్తక ఆవిష్కరణ



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లా గణాంకాల శాఖ సమగ్ర సమాచారంతో రూపొందించిన 2023-24 “పుస్తకమును ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, బి. చందర్, ఇంచార్జి సిపివో యల్. శివ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులంలో మాదిరి ఎన్నికల నిర్వహణ




లోకల్ గైడ్, రంగారెడ్డి, చేవెళ్ల :మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య భావన రావడం కోసం భారత ప్రభుత్వ ఎన్నికల విధానాన్ని అనుసరిస్తూ,అవి ఏ విధంగా నిర్వహించబడతాయో పూర్తి అవగాహన కలిగించే విధంగా సాంఘిక శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో స్కూలు మరియు కళాశాల స్థాయిలో విద్యార్థి నాయకులను ( సిపిఎల్,ఎస్పిఎల్)ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ముఖ్య అధికారిగా ప్రిన్సిపాల్ జంగం నరేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు పారదర్శకమైన నీతి నిజాయితీ కలిగిన వారిని ఎన్నుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ లింగస్వామి, పీడీ శ్రీనివాస్,పిఓ గణేష్, ఉపాధ్యాయులు, రమేశ్, నాందేవ్, మణిమాల,కృష్ణవేణి, నిర్మల, అస్మా, సుమలత,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం.

- ప్రజావాణికి కేవలం ముగ్గురు అధికారులే హాజరు.- మెజార్టీ అధికారుల గైర్హాజరు. - జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్. - అసంతృప్తి వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.




లోకల్ గైడ్/ తాండూర్: ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అంటూ మండల ప్రజలు అధికారుల పైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి కేవలం ఇన్చార్జ్ ఎంపీడీవో, ఉపాధి హామీ, మహిళా సమైక్య ఇలా మూడు శాఖలకు సంబంధించిన అధికారులు మాత్రమే హాజరై, మెజార్టీ అధికారులు హాజరు కాకపోవడంతో,పలువురు అధికారులు ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే, ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపినప్పటికీ, కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు, ప్రజా పాలనలో భాగంగా, ప్రతి సోమవారం అన్ని మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజావాణిని నిర్వహించి, ప్రజల వద్దకే అధికారులు వెళ్లి, స్థానికంగా ప్రజలకు ఉన్న సమస్యలను వారి ద్వారా వినతుల రూపంలో స్వీకరించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా పాలన అధికారి ఆదేశించిన విషయం విధితమే.కానీ వీటన్నిటికి భిన్నంగా వ్యవహరిస్తూ, పలువురు అధికారులు ప్రజావాణికి రాలేకపోతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.ప్రతి సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలి అనే ఆదేశాలు ఉన్నప్పటికీ, ఈ నిబంధనలను ఏ ఒక్క అధికారి సక్రమంగా పాటించడం లేదని మండల ప్రజలు అధికారుల పైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు.... రహదారి, తాగునీరు, కరెంటు, ఆరోగ్యం, పెన్షన్లు, భూ సంబంధిత సమస్యలు, సబ్సిడీ గ్యాస్, పొలాలలో విద్యుత్ స్తంభాలు, తీగలు, కొత్త పెన్షన్లు....తదితర సమస్యలతో ప్రజావాణికి వెళ్లి తమ సమస్యలను తెలుపుదామంటే,సంబంధిత శాఖ అధికారి ఉంటాడా, ఉండడా అనే అనుమానం ప్రజల్లో నాటుపోయినట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మండలంలోని అన్ని శాఖ అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరై, తమకు అందుబాటులో ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యూస్ పై దాడిని ఖండిస్తూ -పఠాన్ చేరు జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన -పఠాన్ చేరు సిఐకి వినతిపత్రం అందించిన జర్నలిస్టులు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): మహాన్యూస్ పై దాడిని ఖండిస్తూ పఠాన్ చేరు నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం పఠాన్ చేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం మహాన్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని జర్నలిస్టులు ముక్త కంఠంగా ఖండించారు. మహాన్యూస్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పఠాన్ చేరు సీఐకి నియోజకవర్గం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ..ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, బావ ప్రకటన హక్కును హరించివేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. సంఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. యూనియన్లకు కతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు నియోజకవర్గంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు

### -సహకార సంస్థల మధ్య సహకారం అనే నినాదంతో వేడుకలు

### – ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వరంగల్ (లోకల్ గైడ్ ): అంతర్జాతీయ సహకార వేడుకల్లో భాగంగా నాబార్డ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్, పాక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.




ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కింద ఈ వేడుకలను జరుపుకుంటున్నాం. సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. 2012 లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించడం జరిగింది.మళ్ళీ13 సంవత్సరాల తర్వాత ఈ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఐక్యరాజ్య సమితి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రం మొత్తం ఈ వేడుకలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. నాబార్డ్, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు ఈ అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా సహకార బ్యాంకులో (%జజజజ%) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రుణ, సరఫరా, మార్కెటింగ్, డైరీ, హౌసింగ్ వంటి అనేక రంగాల్లో సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయి. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయి. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు.రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమర్థవంతంగా అమలవుతున్నాయి.అందుకే సహకార భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అనే నినాదంతో సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలపాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అనంతరం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రైతు చిర్ర వేణుకు డిసిసిబి వర్ధన్నపేట బ్రాంచి ద్వారా 27 లక్షల రూపాయల వాహన రుణం కింద మంజూరు అయిన హార్వెస్టర్ ని చైర్మన్ రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈవో వజీర్ సుల్తాన్,నాబార్డ్ డిడిఎం రవి,పాక్స్ చైర్మన్ రాజేష్ కన్నా, డిసిసిబి డిజిఎం అశోక్, ఏజీఎంలు గొట్టం ప్రవంత్,మధు,రాజు బ్రాంచి మేనేజర్లు సమత, బద్రునాయక్, బ్యాంకు, సొసైటీ ఉద్యోగస్తులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లికి లేదు

### - కోవార్డు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ ఎర్రబెల్లి దయాకర్ రావు

### - కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు తుళ్ళ రవి



వరంగల్ ( లోకల్ గైడ్ ): వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు తుళ్ళ రవి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుళ్ల రవి మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతికహక్కు ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదు. దగాకోరు కోవర్టు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ ఎర్రబెల్లి దయాకర్ రావు అని విమర్శించారు. మా ఎమ్మెల్యే జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే నాగరాజుపై చేసిన వ్యాఖ్యలు అవాస్తవం.దయాకర్ రావు చరిత్ర అందరికీ తెలుసు. రేషన్ బియ్యం అమ్ముకొని దందాలు చేసిన ఎర్రబెల్లి మాట్లాడటం సిగ్గు చేటు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎర్రబెల్లి త్వరలో జైలు కు వెళ్తారు. అనుచిత అవాస్తవ వాఖ్యలు చేస్తే ఖబడ్దార్ ఎర్రబెల్లి చూస్తూ ఊరుకోం గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటాం అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొద్దున్న పేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, శ్రీపాది సతీష్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,ఎస్.సి సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్ నాయకులు బుచ్చిమల్లు, కుమారస్వామి,ఉపేందర్,భాస్కర్, భీమానాయక్,సురేందర్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కాశిపురం నుండి అలంపూర్ వరకు రోడ్డు వేయాలి




గద్వాల, లోకల్ గైడ్ :అల్లంపూర్ మండలం కాశిపురం గ్రామం నుండి అలంపూర్ వరకు రోడ్డు వేయాలని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, అల్లంపూర్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ కాశిపురం గ్రామం నుండి అలంపూర్, టీజీవీ ఫ్యాక్టరీ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాక పోకలకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. ప్రజలు వైద్యం కోసం వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. రోడ్డు పల్ల మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని, బడి పిల్లలకు ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు మధ్యలో చని పోతున్నారని తెలిపారు. గర్భిణీలు మధ్యలో ప్రసవం అవుతున్నారని, అదేవిధం అనేక ప్రమాదాలకు గురికావుతున్నారని తెలిపారు. అత్యవసర సమయంలో (ఎమర్జెన్సీ) అంబులెన్సులు వచ్చిన సరైన టైంకి హాస్పిటల్ కు చేరలేక మధ్యలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వెంటనే కాశిపురం రోడ్డును వేయాలని కోరారు.

## ప్రజావాణికి (73 ) ఫిర్యాదులు



లోకల్ గైడ్, రంగారెడ్డి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులనుఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ32, ఇతర శాఖలకు 41, మొత్తం 73 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు.

లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్న విషయం విదితమే, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, ఈరోజు సీనియర్ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సమక్షంలో, పాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ"గత పదేళ్ల కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా బిఆర్ఎస్ లో చేరారు. దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, 420 పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పడం తో తప్ప పని చేయడానికి రాదు.నిన్న గచ్చిబౌలి పీటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ అయామ్ లోనే 80% పనులు పూర్తి చేసుకున్నాయి". ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్ , కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర దేవాదాయ చేనేత జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: ఎంతో చరిత్ర కలిగిన పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం ఆమె నల్గొండ సమీపంలోని పానుగల్ లో ఉన్న



శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఛాయా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాక అభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రత్యేకత పై ఏపైనా సాహిత్యం ఉంటే ఇవ్వాలని అడిగారు.దేవాలయ చరిత్ర ను తెలుసుకున్న ఆమె దేవాలయ ప్రాముఖ్యతను, అదేవిధంగా శిల్ప విశిష్టత, చరిత్ర అన్నింటిని భద్రపరిచేలా చూడాలని ఆర్కిటెక్టర్ సూర్యనారాయణమూర్తి, అలాగే ధార్మిక పరిషత్ సలహాదారు గోవింద హర్షితో అన్నారు.ఆలయ అర్చకులు ప్రిన్సిపల్ సెక్రెటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి విశేష పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె దేవాలయంలో ఉన్న కోనేరును సందర్శించారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### నల్లగొండ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధిలోకల్ గైడ్,: ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల



వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67 ,రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి.వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని ,ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### అధిక ఫీజులను తగ్గించాలని, పాఠ్యపుస్తకాల దందా బంద్ చేయాలి

### విద్యా శాఖకు తక్షణమే మంత్రిని కేటాయించాలితక్షణమే అధికారులు స్పందించాలి

### లేనియెడల మీ కార్యాలయాల ముందు ఆందోళనలు తప్పవు

### ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్



( లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్ ) ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ముందు ధర్నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ మరియు చైతన్య విద్యాసంస్థల్లో కనీస వసతులు లేకుండా విద్యార్థుల జీవితాలతో



చెలగాటమాడుతున్న ఈ విద్యాసంస్థల్ని తక్షణమే రద్దు చేయాలి అదే కాకుండా స్కూల్ లోపల బుక్స్ మరియు యూనిఫార్మ్ అమ్ముతూ అమాయకులైన విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయలు తీసుకుంటూ చదువును వ్యాపారంగా మార్చిన ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థలను తక్షణమే అధికారులు స్పందించి వారి యొక్క గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ స్కూల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి దగ్గరనే విద్యాశాఖ ఉన్నప్పటికీ పుట్టగొడుగుల మొలుస్తున్న ఈ కార్పొరేట్ విద్యా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి అనుమతి లేని కార్పొరేట్ విద్యా సమస్యలను తక్షణమే రద్దు చేసే విధంగా అధికారులకు సూచించాలని లేని యెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో షాద్నగర్ సమితి సహాయ కార్యదర్శి సాయి చౌహాన్ విజయ్ కుమార్ ఆర్తిక్ నాయుడు గణేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

### ఊట్కూరి ప్రణీత గౌడ్, భాషబోయిన సంతోష్.




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఫీజులు తగ్గించాలి, పాఠ్యపుస్తకాలు, షూ, టై, బెల్టు వ్యాపార దందా బంద్ చేయాలి,హనుమకొండ జిల్లా కేంద్రంలో నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ, పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ హరిత కాకతీయ గల్లీలో ఉన్న నారాయణ పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు అమ్ముతున్నారని డి ఈఓ,ఎం ఈ ఓ కి సమాచారం ఇచ్చినా పట్టించుకోకుండా ఉండటం విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని, అసదానికి ఇది నిదర్శనమని వారు అన్నారు. నారాయణ పాఠశాలలు , హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు, పెన్నులు, షూ ,టై వంటి వాటిని అక్రమంగా అమ్ముతూ లాభార్జనే ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నారు.జీవో 1,10,92,42.. లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ, గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారని, విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ వ్యవస్థను నడుపుతున్నాయని, ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోందని, విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోందని,వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని జిల్లా అధ్యక్షుడు ప్రణీత్, కార్యదర్శి భాష బోయిన సంతోష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు శ్రీవర్ధన్ వినయ్, చిర్ర సాయి చంద్, కొండ చరణ్, పెండ్యాల బన్నీ , శ్రీపతి రాంచరణ్, సాయి , తల్లా సిద్ధు, గండికోట సురేష్ బన్నీ, హర్ష, ఆదిత్య, రమేష్, శివారెడ్డి, సుకుమార్, రాజు, అచ్యుత్, అఖిలేష్ , పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు. అద్దె భవనాల్లో విద్యార్థుల అవస్థలు బీఆర్ఎస్వి



మోత్కూర్లోకల్ గైడ్.: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమం బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సరైన వసతులు లేవని బీఆర్ఎస్వి మోత్కూరు పట్టణ %ఆ%మండల అధ్యక్షులు జంగ శివ,పబ్బు ప్రవీణ్ అన్నారు సోమవారం గురుకుల హాస్టల్ సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో సరైన వసతులు లేవని స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు లేవని సరైన లైటింగ్. కిటికీలకు తలుపులు లేవని ఫ్యాన్లు లేక రాత్రి వేళలో దోమలు కుడుతున్నాయని ఒక గదిలో తరగతులు అదే గదిలో విద్యార్థులు నిద్రిస్తున్నారని.అధ్వానంగా మరుగుదొడ్లు ముఖ్యంగా ఇరుకు గదిలో ఉపాధ్యాయుడు రాసే సరిగా లేదని ఈ సమస్యలపై ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ గారు స్పందించాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా కలెక్టర్...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల



పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక నాణ్యత కలిగిన ఇసుకను లబ్ధిదారులకు చేరేలా మునుగోడు సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ లభించే నాణ్యత గల ఇసుక లబ్ధిదారులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చూడాలని స్థానిక ఆర్టీఓ,తహసీల్దార్ ను కోరారు.లబ్ధిదారులు మైక్రో ఫైనాన్స్ నుండి డబ్బు తెచ్చుకోకుండా మహిళా సంఘాల ద్వారా డబ్బులు తెచ్చుకొని ఇంటి నిర్మాణం పనులను చేపట్టాలన్నారు.లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమ చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకుని తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంలో గృహ ప్రవేశం చేయాలన్నారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అస్తిత్వాన్ని తొక్కాలని చూస్తే ఊరుకోం..

### నేడంతా డిజిటల్ మయమే,సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం

### ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్.. కార్యవర్గం ఎన్నిక..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):డిజిటల్ మీడియా అని చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, నేటి డిజిటల్ కాలంలో.. అన్ని పత్రికలు సోషల్ మీడియా ప్లాట్ ఫాంనే ఆశ్రయిస్తున్నాయని వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్ల సమావేశం వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ పేపర్లకు రాజకీయంగా, ప్రభుత్వ అధికారుల నుంచి రావాల్సిన గుర్తింపుపై చర్చించారు. మనం ఉన్నది ఆశించే స్థాయిలోకాదని, శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. అన్ని పత్రికల్లా మనం కూడా ప్రభుత్వ, రాజకీయ, ప్రజల సమస్యలపై కథనాలు ఇస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని పేపర్లు డిజిటల్ వైపే చూస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్ సంఘానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సలహాదారులుగా నేటిధాత్రి ఎడిటర్ కట్ట రాఘవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ఉపాధ్యక్షులుగా స్పాట్ వాయిస్ ఎడిటర్ చేలిక రాజేంద్రప్రసాద్, అక్షరశక్తి ఎడిటర్ పల్లె రవివంశీమోహన్, ఘంటారావం ఎడిటర్ బొల్లెపల్లి. కిషన్, ప్రధాన కార్యదర్శిగా అక్షరదర్బార్ ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా జననిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, మన కలం ఎడిటర్ సుంకరనేని నర్సయ్య, అక్షర సవాల్ ఎడిటర్ బాదవత్ బాలాజీ నాయక్, సంస్కృతిక కార్యదర్శిగా ఎడిటర్ యాంసాని శ్రీనివాస్, ట్రెజరరీగా కౌడగాని మోహన్ రావు, మీడియా ఇన్ చార్జ్ గా స్పాట్ వాయిస్ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా రావుల రాజేశం, లింగబత్తిని కృష్ణ, సంపతి ప్రభాకర్ రావు, దాసరి మధు సూదన్, వక్కల వెంకటస్వామి, చల్లా రాజిరెడ్డి, కోల జనార్దన్, కే. కిరణ్, పెంచాల రాజును ఎన్నుకున్నారు.

## వికారాబాద్ కేజీబీవి లో ఖాళీగా ఉన్నా పోస్టులకు ఆహ్వానం

### జిల్లా విద్య అధికారి రేణుక దేవి



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ జిల్లా యందు గల కెజిబివి లలో మిగిలిన (12) ఖాళీలు స్పెషల్ ఆఫీసర్, పీజీసిఆర్టి, సిఆర్టి, పిఈటి పోస్టులను భర్తీ చేయుటకు శ్రీయుత రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ గారి ఆదేశానుసారం 2022 - 23 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులోని అభ్యర్థులను రోస్టర్ కం మెరిట్ ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రకారము డీఈవో కార్యాలయం నందు గల నోటీసు బోర్డులో పొందుపరిచిన లిస్టులో ఉన్న అభ్యర్థులు మాత్రమే తేదీ: 03.07.2025 నాడు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తము జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, వికారాబాద్ నందు ఉదయం 11 గంటలకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావలసిందిగా తెలుపనైనది.

## బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతున్న, తప్పిపోయిన పిల్లలను గుర్తించే దిశగా సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై పనిచేయాలన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటును అందించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిడబ్లుఓ కృష్ణవేణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకటేశం, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, అడిషనల్ ఎస్పీ (డిటిసి) మురళీధర్, డిసిపిఓ శ్రీకాంత్, బాలల పరిరక్షణ, చైల్డ్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతిదులు పాల్గొన్నారు.

## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం. - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కోట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు.సోమవారం కోట్ పల్లి మండల ఎంపీడీవో లక్ష్మీనారాయణ పదివి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ సహజం అని అన్నారు.కాగా మండలంలో లక్ష్మీనారాయణ సేవలు అమోఘం అని కీర్తించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కోట్ పల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,యూత్ ప్రెసడెంట్ కొండల్ రెడ్డి, మండల్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ రషీద్, యువ నాయకులు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్ఐ కి సన్మానించిన జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం బైంసా టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యండి.గౌస్ పదవి విరమణ సందర్భంగా ఆయన కు డా: జి.జానకి షర్మిల సన్మానించారు.పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకిత భావం తో పని చేసి అహర్నిశలు శ్రమించి, సేవలు అందించి, పదవి విరమణ చేయడం అభినందనీయ మన్నారు.వారి అశేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్),నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన , ఏవో యూనస్ అలీ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్,రామకృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని వరంగల్ డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య సోమవారం రోజున సందర్శించారు. ఆసుపత్రిలోని ల్యాబ్, ఫార్మసీ, అవుట్ పేషెంట్ (ఓ పి ), ఇన్ పేషంట్ (ఐ పి ) విభాగాలను, వార్డులను పరిశీలించారు. ఓపి, ఐ పి విభాగంలో డాక్టర్ల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమురయ్య, ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ నరసింహస్వామి తో కలిసి డాక్టర్లకు,సిబ్బందికి సీజనల్ వ్యాధులపై తగు సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజలు కూడా సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి, డాక్టర్లు, సిబ్బంది నూతనంగా వచ్చిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కొమురయ్యను సన్మానించారు.

## బాల కార్మిక పనిలో పెట్టుకుంటే యజమానిపై చర్యలు తప్పవుబాల ను రక్షిద్దా రేపటి భవిష్యత్తును నిర్మిద్దాం

### జిల్లా అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం




మహబూబ్ నగర్ జూన్ 30 :( లోకల్ గైడ్ ) బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు ఎస్పీ ఎం బి రత్నం




సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, తప్పిపోయిన, శ్రమలో నలుగుతున్న బాలల్ని గుర్తించి, రక్షించి, పునరావాసం కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యాచరణలో జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందాలు పరిశ్రమలు,వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించి బాల కార్మికుల్ని గుర్తించాలని, వారికి పని చేయిస్తున్న యజమానులపై పీడీ చట్టంతో సహా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు, అవసరమైతే కౌన్సెలింగ్, కేర్ హోమ్‌కు తరలించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినట్లయితే వెంటనే 100 లేదా 1098 కు ఫోన్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం జూలై 1 నుండి 31వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందుకోసం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. బాలలతో పని చేసే అవకాశం ఉన్న హోటల్స్, ఇండస్ట్రీలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు వంటి ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రమణారెడ్డి, సి డబ్ల్యూ సి చైర్మన్ ఎండి నయుముద్దీన్, జువెనల్ జస్టిస్ బోర్డ్ .ఎస్టర్ గ్రేస్, డి ఈ ఎం ఓ మంజుల, డి సి పి ఓ నర్మదా, ఎస్సై కుర్మయ్య, సుజాత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య



తొర్రూర్ (లోకల్ గైడ్)తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో, అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, శాంతియుత దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలుదశ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు అంటూ సాగిన పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు బలిదానాలు పోరాటాలు చేయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 14 సంవత్సరాలు పోరాటం చేసిన ఉద్యమకారులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ఉద్యమకాలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోపిడికి గురిచేసిందన్నారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని గుర్తించి పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు మండల కేంద్రాలలో 240 గజాల జాగను నెలకు 25 వేల పెన్షన్ను అందిస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయక కాలయాపన చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారుల యొక్క సత్తా ఏంటో స్థానిక ఎన్నికల్లో రుచి చూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు, అనపురం వెంకన్న గౌడ్ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు వేల్పుల వెంకన్న విద్యాసాగర్, దామోదర్ సురేష్ వేల్పుల అశోక్ రెడ్యా నాయక్ ఎం వెంకన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సర్కారు పెద్దపీట: మంత్రి జూపల్లి రూ. లక్షలతో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: తెలంగాణలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాన్గల్ మండల కేంద్రంలో రూ. 85 లక్షల ఖర్చుతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యయులపైన ఉందని అన్నారు. యువజన, రైతు, ప్రజా, పౌర సంఘాలు కూడా విద్యార్థులతో పాటు యువతను సన్మార్గంలో నడిపే బాధ్యత తీసుకుకోవాలని కోరారు. విద్య, వైద్యానికి లక్షల రూపాయిలను వెచ్చిస్తున్నారని, పిల్లలను కార్పోరేట్ కు బదులు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయమం, యోగా, ధ్యానం లాంటి



వాటికి సమయాన్ని కేటాయించాలని సూచించారు. అంతకుముందు పాన్గల్ మండలం మల్లాయిపల్లిలోని పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 10 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులు పూర్తి కాగా వాటిని మంత్రి ప్రారంభించారు.

## బట్వాన్ పల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలి..




మంచిర్యాల ప్రతినిధి లోకల్ గైడ్,: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తాహసిల్దార్ కృష్ణతో మాట్లాడుతు గ్రామంలో తరతరాలుగా అన్ని రకాల పండుగలు,గ్రామ సమస్యలపై చర్చలకు వాడుతున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని,ఆ భూమిని కబ్జా నుండి స్వాధీనం చేసుకుని మళ్లీ గ్రామ అవసరాలకు కేటాయించాలని కోరారు.అదేవిధంగా తాళ్లగురిజాల నుండి బట్వాన్ పల్లికి వచ్చే రహదారికి ఇరువైపుల దట్టమైన ముళ్ల చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే ఆ ముళ్ల చెట్లను తొలగించాలని తెలిపారు.గ్రామంలో వీధిలైట్లు,పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ప్రమాదాలకు,అనారోగ్యానికి గురవుతున్నందున వాటిని సక్రమంగా నిర్వహించాలని,గ్రామంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువై ప్రజలపై దాడులు చేస్తు గాయపరుస్తున్నాయని వాటి నివారణ చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించి, వర్షాకాలం సందర్భంగా రోడ్లపై కేజీ వీల్స్ వాహనాలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో పంజాల శ్రీనివాస్ గౌడ్,సదువుల వెంకటరమణ,గోమాస వినోద్ కుమార్,దుర్గం హరికృష్ణ,రత్నం జనార్దన్,రత్నం మల్లేష్,సెల్పటికారి రాజేంద్రప్రసాద్,చల్లూరి వెంకటేష్,చల్లూరి రాజ్ కుమార్,పాగిడి మోహన్,పాగిడి శ్రీకాంత్,దుర్గం రాజేష్,దుర్గం ప్రసాద్,గోమాస వెంకటరమణ,గోమాస వీర్ తదితరులు ఉన్నారు.

## వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకున్న న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి నసీం సుల్తానా



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ సెక్రటరీ శ్రీమతి నసీం సుల్తానా తేదీ 30-06-2025 నాడు లూర్దు నగర్, బిజినాపల్లి లోని వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరిని వారి వివరాలను వారికి కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు అక్కడి ఆశ్రమంలోని వంటగదిని ,వారు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .అదేవిధంగా పరిసరాలను పరిశీలించారు ఈ వయసులో మీరు మంచిగా వ్యాయామాలు ,యోగ చేసుకుంటూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలి అన్నారు ఉదయం సాయంత్రం వేళల్లో విశాల ఆవరణలో వాకింగ్, జాగింగ్ లాంటివి చేస్తే ఆరోగ్యంగా ఉంటారు వృద్ధులతో పాటలు మరియు జానపద గేయాలు పాడించి వారిని ఉత్సాహపరిచారు వారికి ఏమైనా మౌలికపరమైన సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు తదనంతరం వృద్ధులకు పండ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఆశ్రమ నిర్వాహకురాలు మెస్సీ థామస్ ,సిస్టర్స్ మరియు వృద్ధులు పాల్గొన్నారు

## వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకున్న న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి నసీం సుల్తానా



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ సెక్రటరీ శ్రీమతి నసీం సుల్తానా తేదీ 30-06-2025 నాడు లూర్దు నగర్, బిజినాపల్లి లోని వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరిని వారి వివరాలను వారికి కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు అక్కడి ఆశ్రమంలోని వంటగదిని ,వారు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .అదేవిధంగా పరిసరాలను పరిశీలించారు ఈ వయసులో మీరు మంచిగా వ్యాయామాలు ,యోగ చేసుకుంటూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలి అన్నారు ఉదయం సాయంత్రం వేళల్లో విశాల ఆవరణలో వాకింగ్, జాగింగ్ లాంటివి చేస్తే ఆరోగ్యంగా ఉంటారు వృద్ధులతో పాటలు మరియు జానపద గేయాలు పాడించి వారిని ఉత్సాహపరిచారు వారికి ఏమైనా మౌలికపరమైన సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు తదనంతరం వృద్ధులకు పండ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఆశ్రమ నిర్వాహకురాలు మెస్సీ థామస్ ,సిస్టర్స్ మరియు వృద్ధులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో (46) దరఖాస్తులు

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి కలెక్టరు (46) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ..... ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ హాస్టల్స్ లో నిత్యవసర సరుకుల పంపిణీకి టెండర్ విదానం ద్వారా అమలు చేయాలి...

### బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖజానాజిమ్ అలీ అప్సర్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవిందు చారి ఈ సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ జనరల్ హాస్టల్ లకు నిత్యవసర సరుకుల పంపిణీ అయినా కూరగాయలు, చికెన్, గుడ్లు, పాలు, కిరాణం మొదలైన వాటికి టెండర్ విధానాన్ని అమలుచేసి ప్రభుత్వ ఖజానాను కాపాడవలసిందిగా బీసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వినతిలో దన్నోజు అరవింద్ చారి విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి స్పందించి పై అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధనోజు అరవింద్ చారి అన్నారు.

## పత్రికా ప్రచురణార్థం. తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం జూలై 6, 2025.



లోకల్ గైడ్,: తేదీ 30 జూన్ 2025 రోజున గౌరవనీయులు వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కే ఆర్ నాగరాజు గారిని జులై 6/2025 రోజున హనుమకొండలో నిర్వహించే తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రం అందించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు వర్ధన్నపేట మండల అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన దీకొండ ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మిడి సోమయ్య, ప్రతాపగిరి గోవర్ధన్ ప్రతాపగిరి గణేష్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ నవోదయ విద్యాలయం కావాలి




తేదీ: 30-6-2025

జనగామ జిల్లా(లోకల్ గ్రైడ్ ):-జనగామ నియోజకవర్గానికి నవోదయ విద్యాలయం కావాలని గ్రీవెన్స్ సెల్ జనగామ కలెక్టర్ అప్లికేషన్ నాగరత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బీర్రు . ఇస్తారీ ఇవ్వడం జరిగింది. నవోదయ విద్యాలయం కలెక్టర్ సార్ ప్రపోజల్ పంపించినారని నవోదయ విద్యాలయం వలన జనగామ జిల్లా ఎడ్యుకేషన్ అబుగా ఎంతో అభివృద్ధి చెందుతుంద ని అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు ఇతర జిల్లాలకు వెళ్లకుండా జనగాం జిల్లాలోని మంజూరు అవుతే ఎంత బాగుంటుందని తెలిపారు.

## ఇసుక దందా తీరుపై మంత్రి వివేక్ జవాబు చెప్పాలి....

### చెన్నూరు ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్...



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక దందా తీరుపై మంత్రి వివేక్ సరైన సమాధానం చెప్పాలని,ఈ ఇసుక దందాకు ఆయన పార్టీ నాయకులు కారణం కాదా అని చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ రాజా



రమేష్ ప్రశ్నించారు.హైవేపై ఆగి ఉన్న లారీలు,ఇసుక కుప్పలు,జెసిబిలతో ఇసుక తోడేస్తున్న వైనాన్ని ఆయన స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి కళ్లకు కట్టినట్టుగా చూపించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఇసుక దందా లేదు అని చెబుతు వందల నుండి వేల సంఖ్యలో ఇసుక లారీలు నడుపుతున్నది ఎవరని ప్రశ్నించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై అనేక ఆరోపణలు చేసింది మీరు,మీ ఛానల్ కాదా అని ప్రశ్నించారు.ఇప్పుడు జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు మీరే కారణమని ఒప్పుకుంటారా అని అన్నారు.బియ్యం దందా చేయట్లేదని చెప్పుకుంటునే విపరితమైన బియం దందా చేస్తుంది మీ నాయకులు కాదా అని ప్రశ్నించారు.మీ క్యాంపు కార్యాలయంలో నాయకులు బియ్యం దందా గురించి గొడవపడిన మాట వాస్తవం కాదా అని,మీ పిఏ ఇసుక దందా చేస్తున్నాడని జైపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మరి చెప్పిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.ప్రజలు మీకు ఓటేసి గెలిపించింది మీరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తు,ప్రజలకు మంచి చేస్తారని తప్ప సోషల్ మీడియా వేదికపై పోస్టులు పెట్టిన సోషల్ మీడియా వారియర్స్ ని ఇబ్బందులకు గురిచేస్తు వారిపై కేసులు పెట్టడానికి కాదని,ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన ప్రతి నాయకునిపై మీ గుండాలతో ఇష్టానుసారంగా మాట్లాడించడానికి కాదని అన్నారు.మీ రౌడీషీటర్ లు ఈ రోజు తెల్ల చొక్కా వేసుకొని నాయకులుగా చలామణి అవుతు ఇష్టానుసారంగా మాట్లాడుతానంటే కుదరదని,ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు.వ్యక్తుల చేత బెదిరింపులకు గురి చేయడానికి మీకు అధికారమియ్యలేదని గుర్తు చేశారు.ఏ మండలంలో ఏ నాయకుడు ఏమేం మాట్లాడుతున్నాడు ఏ భాష వాడుతున్నాడో వాళ్ళ గత పరిస్థితి ఏంటో ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా తెలుసన్నారు.మీరు మాట్లాడేవి వింటున్నాం కదా అని ఇంకా అలాగే మాట్లాడుతానంటే కచ్చితంగా ప్రతి మాటకి మీరు సమాధానం చెప్పే రోజు దగ్గర్లోనే ఉంటుందని,ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని,ఖచ్చితంగా మీకు వడ్డీతో సహా భవిష్యత్తులో చెల్లిస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా మీరు చెన్నూర్ నియోజక ప్రజలకు మంచి చేయాలని ఆలోచించి,మీ నాయకులని అభివృద్ధిపై శ్రద్ధ పెట్టమని చెప్పి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికైనా ఈ అక్రమ ఇసుక దందాను ఆపాలని,లేదంటే మీ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు,కోటపల్లి,జైపూర్,భీమారం మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :(లోకల్ గైడ్)నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. 28 మందిఫిర్యాదుదారుల నుండి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు తెలియజేశారు..ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని




వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందనిపోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

## అదనపు గదులను ప్రారంభించిన వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...



బాన్సువాడ ప్రతినిధి...(లోకల్ గైడ్)నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు సైన్స్ ల్యాబ్ ను రుద్రూర్ మండల కేంద్రంలో 48 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం గోదాంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోబాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ ,రుద్రూర్ పిఎసిఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నసురుల్లాబాద్, రుద్రూర్ మండలాల నాయకులు, అధికారులు, నెమ్లి పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

లోకల్ గైడ్, రంగారెడ్డి: రంగారెడ్డి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులనుఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ %-%32, ఇతర శాఖలకు 41, మొత్తం 73 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై డిమాండ్

### రేణుక చౌదరికి వినతిపత్రంలిం



లోకల్ గైడ్: ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పలువురు జర్నలిస్టులు సోమవారం డీసీసీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మీడియా వర్గాలు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, జీవనోపాధి కోసం మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. హౌసింగ్ పథకాల్లో పాత్రికేయులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నుండి ప్రత్యేక స్థలాల కేటాయింపును చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.రేణుకా చౌదరి వినతిపత్రాన్ని స్వీకరిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అవసరమైన స్థాయిలో ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:వికారాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ గారి పదవి విరమణ సన్మాన మహోత్సవం పట్టణంలోని ఛాయా ఇన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో గత 8 నెలలుగా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది సహకారంతో సమర్థంగా పనిచేయడానికి కృషి చేశానని అంతేగాక గతంలోనూ తను వికారాబాద్ టిబి ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేశానని, జిజిహెచ్ వికారాబాద్ లో సీస్ ఆర్ ఎం ఓ పనిచేస్తూ, ఇన్చార్జ్ డీఎంహెచ్వో గా పనిచేయడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి మరియు అడిషనల్ కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిఎంహెచ్వో డాక్టర్ తుకారం, డి ఆర్ డి ఓ శ్రీనివాసులు, డి పి ఆర్ ఓ చెన్నమ్మ,డాక్టర్ రవీంద్ర యాదవ్,రిటైర్డ్ డి డి ఎం హెచ్ ఓ డాక్టర్ షిండే, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందం,డాక్టర్ పవిత్ర,డాక్టర్ బి బి జానీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి మహేష్ కుమార్, టీజీవో ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్ మరియు జిల్లా పరిధిలోని వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్ పి లు, క్షేత్రస్థాయి సిబ్బంది, డిఎంహెచ్ఓ గారి కుటుంబ సభ్యులు వారి మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు సిరికొండ మండలం తూంపల్లి జశ్విత ఎంపిక...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) జాతీయ స్థాయి హాకీ పోటీలకు సిరికొండ మండలం తూంపల్లి క్రీడాకారిణీ జశ్విత ఎంపికయ్యారు. తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 25 నుంచి 30 వరకు నిర్వహించిన క్యాంపులో జశ్విత ప్రతిభ కనబరిచిందని పీడీ సడక్ నగేశ్ తెలిపారు. కాగా ఈ జాతీయ స్థాయి పోటీలు జులై 3 నుంచి 8వరకు జార?ండ్లో జరగనున్నాయని ఆయన వెల్లడించారు.

## జులై 1 న లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలో నిజాంబాద్

**తండా తండాలో లంబాడి నంగారా భేరి జెండా ఆవిష్కరణలు.**

**మూడావత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు!**



లోకల్ గైడ్ షాద్ నగర్ :రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతి తండాలో “నంగారా భేరి” జెండా ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది! జులై 1న రాష్ట్రంలో ఉన్న ప్రతి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి నగారా భేరీ జండా ఎగరవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇస్తున్నాం!మిత్రులారా లంబాడి హక్కుల పోరాట సమితి (%ాూూా%)1997 జూలై 1న ఆవిర్భవించింది. మా తండాలో మా రాజ్యం గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మేమెంత మందిమో మాకంతా వాటా కావాలనే నినాదంతో తేజావత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో అవర్గమిచ్చిన లంబాడి (నంగారా భేరి) లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం పోరాట ఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 3000 వేలకు పైగా నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకొని మా తండాలో మా రాజ్యం లక్ష్యాన్ని సాధించింది. మేమెంత మందిమో మాకంత వాటా కావాలని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలని ఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేల చేసుకున్నాం! ఇది లంబాడి హక్కుల పోరాట సమితి విజయం! అదేవిధంగా లంబాడీల భాష గోర్ బోలి ని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకున్నాం, లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటం చేసి ఎన్నో సమస్యలను సాధించుకునం భవిష్యత్తులో నిరంతరంగా లంబాడి జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటదని విద్యార్థుల, ఉద్యోగుల, రైతుల , మహిళల పక్షాన లంబాడి జాతికి ఏ అన్యాయం జరిగినా లంబాడి హక్కుల పోరాట సమితి చూస్తూ ఊరుకోదని అందుకోసమే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడీలను ఐక్యం చేస్తూ భవిష్యత్తులో పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందుండాలని కోరుతున్నామ లంబాడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాంగిరిజన గూడాలను/ లంబాడి తండాల గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలిరాష్ట్ర బడ్జెట్లో బంజారాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలిలంబాడి జాతి అభివృద్ధికి తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలిగిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి నిమిత్తం గత ప్రభుత్వం మంజూరు చేసి సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలిరాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే కుట్రను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, గిరిజన కార్పొరేషన్ల ద్వారానే గిరిజన నిరుద్యోగయువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్రంలో ప్రత్యేక ( గిరిజన) కమిషన్ ఏర్పాటు చేయాలిరాష్ట్ర లో అత్యంత జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం కల్పించాలిగిరిజనులకు జిల్లాను యూనిట్గాగా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలిరాష్ట్రంలో ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చినా ముందుగా లంబాడీల భూములుగుర్తుకొస్తున్నాయి పరిశ్రమ, ఫార్మ పరిశ్రమలు, రోడ్లు ఏ పని అయినా హైదరాబాద్ చుట్టు పక్కలు ఉన్న లంబాడి భూములను గుంజుకుంటున్నారూ తక్షణమే విరమించుకోవాలని లంబాడీల భూములు జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లంబాడీల పై మహిళల పై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు, చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపు నీచరు.

## మహబూబీసంస్మరణ సభలో మాట్లాడుతున్న సీఐటీయు నేత కళ్యాణం వెంకటేశ్వరరావు

### ఐసీడీఎస్ విచ్ఛిన్నానికి పాలకుల కుట్ర

### శ్రమదోపిడి గువతున్న స్కీమ్ వర్కర్లు

### సీఐటీయులో చురుకైన నాయకురాలు మహబూబీ




లోకల్ గైడ్: ఖమ్మం:బహుళార్థక ప్రయోజనాలు కల్పిస్తున్న ఐసీడీఎస్ ను విచ్ఛిన్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్.కే. మహబూబి సంస్కరణ సభ సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐసీడీఎస్ లో శ్రమ దోపిడి జరుగుతుందని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కరువైందన్నారు. అంగన్వాడీల హక్కులకై అంగన్వాడీలను ఐక్యపరచడంలో మహబూబీ కీలకపాత్ర పోషించిందన్నారు. క్రమశిక్షణతో అమలు చేయడంలోనూ సంఘాన్ని చీల్చి అంగన్వాడీల పోరాటాన్ని దెబ్బ కొట్టాలని కుట్రలను తిప్పి కొట్టటంలో మహబూబీ ప్రాత మరవలేనిదన్నారు. అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి అంగన్ వాడీ కార్యకర్తలకు తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని కొనియాడారు. కేంద్రంలో అధికారం వెలక బెడుతున్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులుగా అమలు చూస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం సంక్షేమ బోర్డు వారి హక్కుల రక్షణకై పోరాడాలని, మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా సమర్ధించే దోరణిలో ఉందన్నారు. వ్యతిరేకంగా కార్మికులను కూడగట్టి ముందుకు సాగాలని ఉధృతమైన పోరాటాలు నిర్వహించడమే మహబూబికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపారాణి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గీ కృష్ణ, అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్ఏ. నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి, ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమల్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురసం.సత్యనారాయణ, భూక్య లక్ష్మణ్, మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశాదు పాషా, కుమార్తె అనిసా, రాణి, పద్మ ,జ్ఞానమ్మ, స్వరూప, భారతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి..

### కేశంపేట్ వ్యవసాయ అధికారి శిరీష..



లోకల్ గైడ్ కేశంపేట :డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతీ రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శిరీష తెలిపారు. కేశంపేట్ మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామంలో సోమవారం, ఫార్మా రిజిస్ట్రేషన్ చేసే విధానంలో పాల్గొని.. వ్యవసాయ అధికారి శిరీష పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.**

**బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి:అడిషనల్ ఎస్పీ జి.రమేష్**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.:నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని అడిషనల్ ఎస్పీ జి రమేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ



ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచనలతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్- సమావేశ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి . రమేష్ మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులను కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపెనిలలో పనిచేస్తూ మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛను, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరికి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరికి గురౌతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరినారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ,అస్సిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణవేణి, ఏ.హెచ్.టి.యు ఎస్.ఐ రంగా రెడ్డి,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై రాణా ప్రతాప్
## భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య...





లోకల్ గైడ్: ఖమ్మం జిల్లా : రఘునాథపాలెం మండలానికి చెందిన జీఆర్పీ ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మహత్య. ఎస్సై తో సహా కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని ఆరోపిస్తున్న మృతురాలి బంధువులు. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలింపు. మొదటి నుంచి రాణా ప్రతాప్ ది దురుసు ప్రవర్తన.. వివాదస్పదుడిగా అతనికి పేరుంది. ఖమ్మం లో ట్రైని ఎస్సైగా ఉన్న సమయంలో గన్ను చూపెట్టి బెదిరించి , దాడి చేసిన రాణా ప్రతాప్.. గూడూరులో ఒకేసు విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయిన ఎస్సై రాణా ప్రతాప్..

## ఎస్బీఐ 70వ వార్షికోత్సవం సందర్భంగా
## జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు



నిర్మల్ : లోకల్ గైడ్ :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) స్థాపించబడిన తేది జూలై 1, 1955 నుంచి రేపటితో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలోని మొత్తం 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారంభమైన సంస్థ, 1955 జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి, దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు. వినియోగదారులకు సురక్షితంగా, వేగవంతంగా, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్యూర్ బ్యాంకింగ్, నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అనాథాశ్రమాలకు అవసరమైన వస్తు సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సామగ్రి అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్ గోపాల్ పేర్కొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి..

**- అరకొరగా ఆట స్థలాలు,పత్త లేని ఫైర్ సేఫ్టీలు,అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధనజీ.వో నెం 91కు విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్స్ అధికరేట్లకు అమ్మకాలు- ఏఐఎస్ బీ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు.**



గాంధారి ప్రతినిధి: (లోకల్ గైడ్)కామారెడ్డి జిల్లాగాంధారి సదశివానగర్ మండల కేంద్రంలో గల కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఎవరికీ వారే ఇష్టానుసారంగా వ్యవహారిస్తు అధిక ఫీజులు వసులు చేస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్,తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, బీసీ



విద్యార్థి సంఘాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గాంధారి, సదశివానగర్ మండలలో ఉన్న కొన్ని ప్రైవెట్ పాఠశాలలలో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేపడుటలేరని, కేవలం ఇంటర్,డిగ్రీ పాస్ పేయిల్ అయినా వారితోనే విద్యాబోధన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.జీ.వో నెం 91 కు విరుద్ధంగా కొన్ని పాఠశాలల్లోనే అధికరేట్లకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్స్,టై, బెల్ట్,షూస్,ఐడి కార్డు లూ విక్రయిస్తున్నారని వారు అన్నారు.కొన్ని పాఠశాలలో అయితే విద్యార్థులు ఆడుకోవడానికి అరకొరగా ఆట స్థలాలు ఉన్నాయని అన్నారు..ఫైర్ సేఫ్టీలు ఏమాత్రం లేవని వారు అన్నారు.కావున వెంటనే ఈ ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలపై మండల విద్యాధికారాలు,జిల్లా విద్యాశాఖ అధికారూలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.లేనిచో మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లను ముట్టడిస్తామని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోండి:

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని ఆవిష్కరణ.**




నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని



ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చుని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం..





లోకల్ గైడ్: ఖమ్మం : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి . ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చుల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు , షేక్ అబ్బాస్ , కొంద్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , తెలంగాణ ఉద్యమకారుడు రజక సంఘం రాష్ట్ర నేత " గొట్టే పర్తి శ్రీను" వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్ష్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.......



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని ప్రముఖ వైద్యులు జగదీష్ నాయుడు అన్నారు.బెల్లంపల్లిలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో



మంచిర్యాల జిల్లా అండర్16, అండర్19క్రికెట్ ఎంపిక పోటీలు జరిగాయి.ఈ ఎంపిక పోటీలను అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా ముందుండాలని కోరారు.జిల్లా నలుమూలల నుండి సుమారు 100మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యారు క్రీడాకారులకుప్రముఖ న్యాయవాది నల్లుల సంగీత భోజన సదుపాయం కల్పించారు.న్యాయవాది సంగీత తో పాటు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్ గౌతమ్ ఒకేషనల్ ప్రిన్సిపాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు నిర్మల్,ఆదిలాబాద్,ఆర్మూర్,నిజామాబాద్,బెల్లంపల్లిలో జరిగే టోర్నమెంట్ లలో పాల్గొంటారని జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు బెల్లంపల్లిలో నాలుగు రోజులపాటు క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## 72 గంటల డిగ్రీ , పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయండి...పిడిఎస్ యు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల విడుదలకై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జూలై (2,3,4 ) తేదీల్లో 72 గంటల పాటు డిగ్రీ ,పీజీ, ఇంజినీరింగ్,ప్రొఫెషనల్ కళాశాలల బంద్ ను విద్యార్థులు కళాశాలల యాజమాన్యాలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బంద్ ప్లా కార్డ్స్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీణ్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.. కళాశాలల్లో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఇంజనీరింగ్ మరియు ప్రొఫెషనల్ కళాశాలలో కోర్స్ ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు.. ఈ విద్యా సంవత్సరం కళాశాలలు విద్యార్థుల నుండి ముందుగానే డబ్బులు చెల్లించుకొని ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విద్యార్థుల అకౌంట్స్ కి లింక్ కలిపి రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అన్నారు.అదే విధంగా లక్షల రూపాయలు డొనేషన్స్ తీసుకొని ఇంజనీరింగ్ కాలేజీలు సీట్లు అమ్ముకుంటూ ఇంజనీరింగ్ కాలేజీలు వ్యాపారం చేస్తున్నాయని అన్నారు.వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పేద విద్యార్థుల భవిష్యత్ ను నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నిఖిల్,దేవిక,సాయి కిరణ్,దుర్గా ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ప్రవేట్ బడులను మూసివేయాలి

**జడ్చర్ల మండల విద్యా ధికారికి బిజెపి పార్టీ యువకులు వినతి పత్రం అందజేత**




జడ్చర్ల జూన్ 30 (లోకల్ గైడ్) భారతీయ జనతా యువ మోర్చా జడ్చర్ల శాఖ అధ్వర్యంలో మండల విద్య అధికారి మంజుల కి జడ్చర్ల పట్టణంలో గుర్తింపు లేని పాఠశాలల మీద ఖఠినచర్యలు తీసుకోవాలి అని వినతి పత్రం సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మాట్లడుతూ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పేద ప్రజల వర్గాల కు పిల్లలకు అందించే విధంగా ప్రవేట్ పాఠశాల పై పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై యజ మాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకొని సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాలలపై దాడి నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ అధ్యక్షులు పిట్టల నరేష్, యశ్వంత్, సూరజ్, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

**-బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి**



వరంగల్ ( లోకల్ గైడ్ ): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కోసం కార్యకర్తలు కృషి చేయాలని వర్ధన్నపేట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి పిలుపునిచ్చారు. సోమవారం రోజున మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఆదేశాల ప్రకారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ ఎంపీటీసీ పరిధిలో గ్రామ ఇన్చార్జి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి లతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహిళా భృతి 2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగుల మృతి 3000, ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రికల్ స్కూటీ, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం, కౌలు రైతుకు కూడా రైతు భరోసా ఇస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు అమలుపరచలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుకొండ వేణు గోపాల్ రావు, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి రాజు, మాజీ సర్పంచ్ ఆర్ ఎల్ ఈ స్రవంతి అంజన్ రావు, రైతు కన్వీనర్ గోక రవి, దేవస్థానం డైరెక్టర్ గోకరాజు, మాజీ ఉపసర్పంచులు సతీష్, సీన పెల్లి సారయ్య, సూర సారంగపాణి, మాజీ వార్డు సభ్యులు బుక్షపతి, నరసయ్య, భాస్కర్, సంతోష్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య,వెంకటేశ్వర్లు, అశోక్, నరసయ్య, సంపత్,అంబేద్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి



జడ్చర్ల / నవ పేట జూన్ 30 (లోకల్ గైడ్):ప్రజావాణిని కార్యక్రమం సోమవారం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని నవాబుపేట మండలం ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చెప్పట్టిన ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలతో తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిధిలోని గ్రామలలో స్థానికంగా నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు వీక్లీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల్ లెవెల్ ఆఫీసర్స్, ఎంపీవో, ఏపీవో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ , టెక్నికల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదు.. రాజా సింగ్ విషయంలో బీజేపీ కీలక ప్రకటన..!




**హైదరాబాద్, :** బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రాజా సింగ్ విషయంలో తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన చేసింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం పరాకాష్ఠకు చేరిందని, రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నికలలో రాజాసింగ్ కూడా నామినేషన్ వేస్తానని పార్టీ కార్యాలయానికి వచ్చారని తెలిపింది. ఆ సమయంలో విషయమై జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాజాసింగ్ చర్చించారు. ఇక రాజాసింగ్ కోరిక మేరకు నామినేషన్ పత్రాలు ఇచ్చి నామినేషన్ వేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపింది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికార శోభా కరండ్లాజేకి 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మద్దతుతో నామినేషన్ ఫామ్ సమర్పించవలిసి ఉండగా, వారు కేవలం ముగ్గురు సభ్యుల సంతకాలతో ఉన్న ఫామ్ మాత్రమే సమర్పించినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం.. రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో పోటీ చేయడానికి 10 మంది స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంతకాలతో మరో ఫామ్ సమర్పించవలిసిందిగా శ్రీమతి శోభా కరండ్లాజే రాజాసింగ్ కోరారు. అయితే, రాజాసింగ్ నామినేషన్ కి మద్దతిచ్చే స్టేట్ కౌన్సిల్ సభ్యులు లేక చేతులెత్తేసి పార్టీ పోటీ చేయనివ్వట్లేదని అబద్ధాలతో పార్టీపై అభాండాలు వేస్తున్నట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డికి సమర్పించిన రాజీనామా పత్రాన్ని ఆయన జాతీయ అధ్యక్షుడికి పంపించడం జరుగుతుందని తెలిపింది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు రాజీనామా లేఖ సమర్పించాలని, పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదని బీజేపీ పార్టీ పేర్కొంది. గతంలో కూడా ఇలాంటి క్రమశిక్షణారాహిత్య వ్యవహారాలతో సస్పెండ్ అయితే మళ్లీ పార్టీలోకి తీసుకున్నామని.. ప్రధానమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వారి నియోజకవర్గానికి వచ్చినా సరే వారి కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా ఉంది రాజాసింగ్ వ్యవహారమని పార్టీ తెలిపింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. పార్టీ క్రమశిక్షణను అనేకసార్లు రాజాసింగ్ ఉల్లంఘించినట్లు తెలిపింది. చివరకు ఈరోజు వారే రాజీనామా చేసారని పార్టీ ప్రకటించింది.

## లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం.. మరో ఇద్దరి అరెస్ట్..!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ పెంచుతున్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి..ఈ కేసులో నిందితులుగా ఉన్న బాలాజీ, నవీన్‌లను అదుపులోకి తీసుకున్నారు సిట్ పోలీసులు.. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి రూ.8.20 కోట్ల రూపాయలు తరలించినట్టు బాలాజీపై ఆరోపణలు ఉండగా.. ఇండోర్ లో బాలాజీని అదుపులోకి తీసుకున్నారు సిట్ పోలీసులు.. బాలాజీ లొకేషన్ ఆధారంగా ఇండోర్ వెళ్లిన సిట్ బృందం.. అతడిని పట్టుకుంది.. ఇక బాలాజీతో పాటు నవీన్‌ను కూడా అదుపులోకి తీసుకుంది.. ఆ ఇద్దరు నిందితులను ఇండోర్ నుంచి విజయవాడ తరలిస్తున్నారు సిట్ అధికారులు.. కాగా, లిక్కర్ కేసులో సిట్ అధికారులు దూకుడు చూపిస్తున్నారు.. ఇతర రాష్ట్రాలతో పాటు.. ఇతర దేశాల్లో ఉన్నవారిని కూడా అరెస్ట్ చేయడంపై దృష్టి సారించారు.. ఇప్పటికే అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా.. విదేశాల్లో ఉన్న లింక్ లపై కూడా ఫోకస్ పెట్టారు సిట్ అధికారులు.. మరోవైపు, తాజాగా అరెస్ట్ అయిన నిందితులను మరింత లోతుగా ప్రశ్నించేందుకు సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.. దీని కోసం కోర్టుల అనుమతి తీసుకుంటున్నారు..

## కర్ణాటకలో సీఎం మార్పు పుకార్లు.. ఖర్గే సంచలన వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ,:** కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై పార్టీ హైకమాండ్‌కు చర్య తీసుకునే అధికారం ఉందని స్పష్టం చేశారు. అక్టోబర్‌లో ముఖ్యమంత్రి మార్పుపై రాష్ట్రంలో ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ అంశాన్ని తాజాగా మీడియా ప్రతినిధులు ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి మార్పు నిర్ణయం పార్టీ హైకమాండ్ చేతిలో ఉంది. హైకమాండ్‌లో ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. ఈ నిర్ణయాన్ని హైకమాండ్‌కే వదిలేయాలి. కానీ ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించడానికి ప్రతయత్నించకూడదు." అని ఖర్గే వ్యాఖ్యానించారు. కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వ మార్పు జరుగుతుందనే ఊహాగానాల మధ్య. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన "హైకమాండ్" వ్యాఖ్యపై బీజేపీ వ్యాంగంగా స్పందించింది. ఖర్గే కాకపోతే "పార్టీ హైకమాండ్" ఎవరు అని యంగ్ ఎంపీ తేజస్వీ సూర్య ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చాలా వింతగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో ఓ పోస్ట్ చేశారు. "కాంగ్రెస్ హైకమాండ్ రూపురేఖలు లేనిది. అది ఎవరికీ కనిపించదు, వినిపించదు. కానీ అది ఉన్నట్లు అందరూ అనుభూతి చెందుతారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ అధిష్ఠానం అని ప్రజలు భావిస్తున్న పార్టీ అధ్యక్షుడు కూడా అది తాను కానని అంటున్నారు" అని రాసుకొచ్చారు. కాగా.. ఇప్పటికే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనకు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కు మధ్య విభేదాలు ఉన్నాయనే పుకార్లను తోసిపుచ్చారు. " డీకే శివకుమార్, నేను కలిసే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు శిలలాగా చెక్కుచెదరకుండా ఉంటుంది. బీజేపీ అబద్ధాలకు పేరుగాంచింది. వాళ్లు చేసే వ్యాఖ్యలపై మేము స్పందించము." అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు.

## పాశమైలారం ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, :** పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో సోమవారం ఉదయం జరిగిన భారీ పేలుడు ఘటన రాష్ట్రాన్ని షాక్‌కు గురిచేసింది. ఈ ఘోర ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల ధాటికి పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం విచారం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అధికారికంగా చేసిన ప్రకటనలో.."పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో పలువురు మరణించడం కలచివేసింది. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఆదేశాలు సంబంధిత అధికారులకు ఇచ్చాను. ప్రభుత్వంగా మేము బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. పాశమైలారం ఘటనపై అధికారులు సంపూర్ణ నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 10 మంది మృతి చెందగా, మరెందరో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైన స్థితిలో ఉండగా, రెస్క్యూ చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

# నానాకాలం చదువులు



'వానాకాలం చదువు'లంటారు. ఇప్పటికీ దేశంలో చాలాచోట్ల వానకీ, చదువుకీ చుక్కెదురే. చెట్ల కిందో, అరుగుల మీదో, అంతంతమాత్రపు కప్పు కిందో బడులు నడిపేటప్పుడుబీ చక్కా నడిచి పోడానికి పక్కారోడ్లు లేనప్పుడు వానాకాలంలో చదువుకు గంట కొట్టి ఇంటికి పరిమితమవక తప్పదు. వెనకటి కాలంలో చదువు చెప్పే రోజులతో సమానంగా నిషేధించే రోజులూ ఉండేవి. అష్టమి, నవమి, చతుర్దశి, అమావాస్య, పౌర్ణమి మొదలైన తిథుల్లో, గ్రహణం పట్టినప్పుడూ అధ్యయనం కూడదు. వాటిని 'అనధ్యయన దినా'లనేవారు. వేదాలు, ఇతర రహస్య విద్యల వల్లింపైతే వర్షాకాలంలో పూర్తిగా నిషిద్ధం. నేర్చుకున్నది మాత్రం నెమరు వేసుకోవచ్చు. క్రమంగా కేలండర్ మారిపోయి వర్షర్తువూ, చదువుల ఋతువూ ఒకేసారి మొదలవడం ప్రారంభించాయి. మినహాయింపులున్నా ఆ రెంటి మధ్యా వైరుధ్యం పోయి సయోధ్య వెల్లివిరుస్తోంది. వానలతో పచ్చదనాన్ని తెచ్చుకుని కొత్త ఉత్సాహాన్ని నింపుకొనే ప్రకృతితో చదువుల ఋతువు పోటీపడుతూ రహదారులనూ, బడితావులనూ పిల్లల సందడితో వర్ణరంజితమూ, కర్ణరంజితమూ చేస్తోంది. మరోపక్క విచిత్రంగా ముల్లు ఈ కొస నుంచి పూర్తిగా దాని వ్యతిరేక దిశకు తిరగడమూ జరుగుతోంది. చదువుల అభావ దినాలు పోయి ఉల్బణ దినాలు వచ్చాయి. ఋతు నిర్బంధాలూ, తిథివార నిషేధాలూ పోయి చదువుల కేలండర్ 'సార్వకాలికత'ను తెచ్చుకుంటోంది. వానా కాలం చదువులు పోయి నానాకాలం చదువులొచ్చాయి. అది మరోరకం వైపరీత్యానికి దారి తీసింది. అంతటా కాకపోయినా, అనేక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో వేసవి సెలవులు కుదించుకుపోతున్నాయి. ప్రత్యేకించి పబ్లిక్ పరీక్షలు రాయబోయే పిల్లలకు వేసవి తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ పైన వేసవి పొడవునా ట్యూషన్ తరగతులకు హాజరవడం అనివార్యమవుతోంది. భుజాలను వంచే పుస్తకాల బరువుకు తోడు మస్తకాలను భయాందోళనలతో నింపే చదువు బరువూ పెరిగిపోతోంది. 'స్కూలు వర్కు'ను మించి 'హోము వర్కు' నివ్వడంతో బడికీ, ఇంటికీ తేడా చెరిగిపోయి, వేరే వృత్తి ఉద్యోగాల్లో తలమునకలయ్యే తల్లితండ్రులే టీచర్లు గానూ మారి, అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. తల్లుల పరిస్థితి మరీ ఘోరం. ఉద్యోగానికి అదనంగా వంటపనీ, ఇంటిపనీ, పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ఉపాధ్యాయిని పాత్రనూ పోషించవలసి వస్తోంది. స్త్రీ, పురుష బాధ్యతల మధ్య అసమానతలు కొనసాగుతున్న పరిస్థితిలో గృహిణికి ఇదెంత భారమో ఊహించగలం. స్కూలు ఫీజులూ, ఇతరత్రా వసూళ్ల రూపంలో వేలు, లక్షలు ధారపోస్తున్నా తల్లితండ్రులకు 'టీచరీ' రూపంలో ఈ అదనపు చాకిరీ తప్పడం లేదు. ఆటపాటలతో సహా ఇతరేతర మానసికోల్లాసాలకు ఒకటి, రెండు గంటలైనా ఒత్తిడి లేని స్వేచ్ఛా సమయం చిక్కని పిల్లల పాలిట చదువు అక్షరాలా 'నిర్బంధ' విద్యే అవుతోంది. విద్యాసంస్థలు చదువు బరువు తగ్గించకుండానే అదనపు వేళల్లో ఆటపాటల బరువునూ మోపడంతో పిల్లలకసలే ఊపిరి సలపడం లేదు. దేశంలో విద్యాబోధన ఎంత శాస్త్రీయంగా జరుగుతోందో పట్టించుకునే వ్యవస్థ అసలేదైనా ఉందా, చదువులు పిల్లల శారీరక మానసిక వికాసానికేమైనా సాయపడు తున్నాయా అన్న ప్రశ్నలు తల్లితండ్రుల నుంచే ఎదురవుతున్నాయి. పరీక్షలలో సాధించాల్సిన మార్కుల గరిష్ఠ శాతం కూడా ఇప్పుడు మారిపోయింది. తదుపరి చదువుకు ఏ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలోనైనా సీటు రావడానికి డెబ్బై, ఎనభై శాతం మార్కులు కూడా సరిపోవడం లేదు, తొంభై శాతం దాటి తీరాల్సిందే. దాంతో పిల్లల్లో పోటీ, అసూయ, అలజడి, ఆందోళన, ఒత్తిడి పెరిగి పోతున్నాయి. తమ చదువూ, భవిష్యత్తుల గురించి తల్లితండ్రులు కనే కలల భారం పిల్లల కను రెప్పల మీద పడి వాళ్ళ నిద్రను హరిస్తోంది. పిల్లల్లో గ్రహణశక్తి, చురుకుదనం పెరిగిన మాట నిజమే కానీ, మొత్తంగా నేటి ఈ చదువుల తీరు ఆదర్శవంతమేనా అన్న సందేహం మాత్రం వదలకుండా వేధిస్తూనే ఉంది. ఇక చదువుల్లో రకరకాల అసమానతలు పెరగడమే తప్ప తగ్గుతున్న జాడలేదు. ఉజ్జ్వల భవిష్యత్తు వైపు నడిపించే చదువుల నిచ్చెనపై చివరి మెట్ల మీద చతికిల బడుతున్నవారు నేటికీ అసంఖ్యాకమే. ఇంకోవైపు నూటికి నూరుశాతం అక్షరాస్యతను సాధించడానికి ప్రభుత్వాలు ఇప్పటికీ ఆపసోపాలు పడుతూనే ఉన్నాయి. నూటయాభయ్యేళ్ళ క్రితం, బ్రిటిష్ వలస పాలన ప్రారంభం నాటికి మూడు శాతం పైచిలుకు ఉన్న అక్షరాస్యత ఇప్పుడు ఎనభై శాతానికి చేరడం, విడిగా చూసినప్పుడు ఒకింత ఊరటే కానీ, ఎన్నో దేశాలతో పోల్చితే ఈ పెరుగుదల వేగమూ, శాతమూ ఏమంత విశేషం కావని పెదవి విరిచేవారూ ఉన్నారు. ఇందులో మళ్ళీ ప్రాంతీయంగా, జెండర్ పరంగా అంతరాలూ యథాతథం. ఎప్పుడో కానీ సోదిలోకి రాని ఈశాన్య రాష్ట్రాలు అక్షరాస్యతలో అగ్రస్థానంలో ఉండటం ఒక విశేష మైతే, ఎంత ప్రామాణికమో తెలియదు కాని, బిహార్‌తో కలసి ఆంధ్రప్రదేశ్ ఆ పట్టికలో అడుగు బొడుగు స్థానాలలో కనిపించడం కలవరపరిచే విషయం. ఇక చదువుల నాణ్యత విషయానికొస్తే, పట్టికలో మన దేశం స్థానం ఉసూరుమనిపించే మరో అధ్యాయం. చదువుకీ, మంచి రాబడిగల ఉద్యోగాలకూ పీటముడి పడిన దశలో విద్యాభ్యాసం పూర్తిగా పరుగు పందెంగా మారి పిల్లల్ని విపరీత శ్రమకూ, అలసటకూ గురిచేస్తున్న మాట నిజం. చదువుల మరో పరమార్థమైన జ్ఞాన సముపార్జనకు కూడా పెద్ద పీట వేస్తూ ఎప్పటికది నిలకడ తెచ్చుకుంటుందో, పిల్లల్ని పరీక్షల భయతీరాన్ని దాటించి వైజ్ఞానికపు వెలుగుల ఉల్లాస తీరం వైపు నడిపిస్తుందో కాలమే తేల్చాలి.

## విదేశీ విశ్వవిద్యాలయాలతో విద్యకు ముప్పు?



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐదు విశ్వవిద్యాలయాలు జాతీయ విద్యావిధానం 2020కి అనుగుణంగా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2023 ప్రకారం భారతదేశంలో క్యాంపస్‌లను స్థాపించడానికి సిద్ధమవుతున్నందున, భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు జరుగుతోంది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్శిటీ ఆఫ్ లివర్‌పూల్, విక్టోరియా యూనివర్శిటీ, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్శిటీ, ఇన్‌స్టిట్యూట్ యూరోపియో డి డిజైన్ (ఇటలీ) 2026- 2027 మధ్య కార్యకలాపాలను ప్రారంభించనున్నారు.యుజిసి ఆమోదం పొందిన మొదటి విదేశీ విశ్వవిద్యాలయంగా 2025 ఆగస్టులో గురుగ్రామ్ క్యాంపస్‌ను ప్రారంభించనున్నది సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం. ఈ విదేశీ క్యాంపస్‌లు భారతదేశ విద్యారంగాన్ని మెరుగుపరుస్తాయా లేదా దాని ఉన్నత విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తాయా అని మేధావుల్లో చర్చకు దారితీసింది. భారతీయ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల రాక గణనీయమైన ప్రయోజనాలను హామీ ఇస్తున్నది. అగ్రశ్రేణి సంస్థలు అధిక -నాణ్యతగల పాఠ్యాంశాలు, ప్రపంచ బోధనా పద్ధతులు, పరిశోధన అవకాశాలను అందించగలవు. భారత దేశంలో ప్రపంచస్థాయి ఉన్నతవిద్యాసంస్థల కొరతను పరిష్కరిస్తాయి. ప్రస్తుతం ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత సంస్థలు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పోటీపడుతున్నాయి. విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కంటే తక్కువ ఖర్చుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డిగ్రీలను పొందగలుగుతారు. ఆర్థిక భారాన్ని తగ్గిస్తారు, 2022లో 6,50,000 మంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదువుతున్నందున రూ. 1.3 లక్షల కోట్ల వార్షిక ప్రవాహాన్ని నివారిస్తారు. ఈ క్యాంపస్‌లు 2022లో దాదాపు 1 మిలియన్ భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నందున మేధోవలస కూడా అరికట్టగలవు. 2024 నాటికి 80 బిలియన్ల డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేయబడిన ఆర్థిక వనరులను నిలుపుకోగలవు. ఐఐటి ఢిల్లీ క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం వంటి సహకార కార్యక్రమాలు ఆవిష్కరణను ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు. గుజరాత్‌లోని జిఐఎఫ్‌టి సిటీ వంటి కేంద్రాలు పన్ను మినహాయింపులు అందిస్తూ డీకిన్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అధ్యాపకులు, పరిశ్రమ-సమలేఖన కార్యక్రమాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా ఉపాధిని పెంచుతాయి. ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ప్రపంచస్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకు ఇది గేమ్- ఛేంజర్. అయితే, విద్య పరిరక్షణ నేతలు, విమర్శకులు సంభావ్య ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రూ. 10,000, రూ. 50,000తో పోలిస్తే సంవత్సరానికి రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు అంచనా వేయబడిన అధిక ట్యూషన్ ఫీజులు సంపన్న విద్యార్థులకు ప్రాప్యతను పరిమితం చేస్తాయి, ప్రాథమిక, ఉన్నత విద్యను పొందేందుకు చాలా మంది కష్టపడుతున్న దేశంలో అసమానతలను తీవ్రతరం చేస్తాయి. స్కాలర్ షిప్‌లు లేదా నిశ్చయాత్మక చర్యలు లేకుండా వరుసగా 25.9%, 21.2% నమోదు రేట్లు కలిగిన షెడ్యూల్డ్ కులాలు, తెగలు వంటి అట్టడుగు వర్గాలు ఉన్నత విద్యకు దూరమవుతారు. భారతదేశంలోని విదేశీ క్యాంపస్‌లు దేశీయంగా ప్రతిభను, అలాగే వనరులను నిలుపుకునే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. అయితే, భారతదేశంలో 40 మిలియన్ల ఉన్నత విద్య విద్యార్థులు కొంత భాగాన్ని మాత్రమే అందించే వాటి పరిమితి స్థాయి వాటి ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల విజయం వ్యూహాత్మక నియంత్రణపై ఆధారపడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. నష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వం అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అమలు చేయాలి. పెరిగిన నిధులతో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలి. ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యా అంతరాలను పరిష్కరించడం కూడా చాలా కీలకం. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశం అంతర్గతంగా ముప్పు కాదు కానీ జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరం. సరైన విధానాలతో ఇది భారతీయ ఉన్నత విద్యను ప్రపంచ కేంద్రంగా మార్చగలదు. భారతదేశం ఈ విద్యాపరమైన కూడలిలో ఉన్నందున, రాబోయే సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

## అటు రణదాహం.. ఇటు నోబెల్ మోహం



నోబెల్ శాంతి బహుమతిని ఎలాగైనా పొందాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉవ్విళ్లూరుతున్నారు. పదవిలోకి రాక ముందు ఎన్నికల ప్రచారంలో తాను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ రష్యా మధ్య యుద్ధాన్ని ఆపుతానని హామీ ఇచ్చినా ఆయన అధికార పగ్గాలు పట్టిన తరువాత ఏమీ చేయలేకపోయారు. పైగా కొన్ని దేశాల వైపు మద్దతుగా నిలిచి యుద్ధాలను మరింత ప్రేరేపించడమే కాదు ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగడం వివాదాలకు దారి తీస్తోంది. దీనికి ఉదాహరణ ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధమే. నోబెల్ బహుమతికి అర్హతలను పరిశీలిస్తే దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలు చేయడం, సాయుధ దళాలను తక్కువగా వినియోగించడం, శాంతి కోసం అంకిత భావంతో కృషి చేయడం తదితర లక్ష్యాలను సాధించిన వారికే నోబెల్ శాంతి బహుమతి పొందడానికి అర్హత ఉంటుందని నోబెల్ బహుమతి సంస్థాపకులు ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో స్పష్టం చేశారు. దీన్ని బట్టి ట్రంప్‌కు ఆ అర్హత ఉందా అన్నది ప్రశ్నార్థకం. డొనాల్డ్ ట్రంప్ శాంతి కాముకుడు కాదు. పదవిలో లేనప్పుడు ఆయన యుద్ధాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తానే అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమయ్యేది కాదని బీరాలు పలికారు. అమెరికా శాశ్వత యుద్ధాలకు అమెరికాలోని ప్రపంచవాదుల వైఖరిని ట్రంప్ సిద్ధాంతం తప్పుపట్టింది. అమెరికా ఇరాన్ చర్చల్లో ఉంటుండగా ట్రంప్ నిఘా వ్యవస్థ, శ్వేతభవనం అత్యంత సన్నిహితుడు ఇజ్రాయెల్ నాయకత్వం కలిసి జూన్ 13న ఇరాన్‌పై దాడులను ప్రారంభించాయి. మొట్టమొదట ట్రంప్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో వీరిద్దరూ ఈ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోదని ప్రకటించారు. పశ్చిమాసియాలో అమెరికా సైనికులపై కానీ, అమెరికా స్థావరాలపై కానీ లక్ష్యంగా చేసుకుని దాడులు చేయకూడదని ఇరాన్‌ను హెచ్చరించారు. ఆ ప్రకారం ఇరాన్ ఏమీ చేయలేదు. కానీ టెహ్రాన్ టార్గెట్ నేరుగా ఇజ్రాయెల్ పైనే. ఇరాన్ క్షిపణుల పైన ఇజ్రాయెల్ దాడులు చేయడం, అమెరికా బి 2 బాంబర్లు బంకర్లను ధ్వంసం చేసే బాంబులను ఫర్దోపై ప్రయోగించడం, అమెరికా సబ్‌మెరైన్లు నతాంజ్, ఇస్ఫహాన్ న్యూక్లియర్ ప్లాంట్లపై దాడులు చేయడం ఇవన్నీ జరిగాయి. ఇదంతా నిస్సందేహంగా ట్రంప్ ప్రారంభించిన యుద్ధమే. అమెరికాలో, పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతానన్న హామీతో ట్రంప్ అధికారంలోకి వచ్చారు. కానీ ఆరు నెలల్లోనే యుద్ధోన్మాదిగా మారారు. ప్రపంచవాద దురాక్రమణ దారుడుగా పెరిగారు. యుద్ధాల విషయానికి వస్తే అమెరికా తాను చేసిన ఘోరమైన పొరపాట్లు ఏమిటో అంతగా తెలుసుకోవడం లేదు. 2001లో అల్‌ఖైదా ఉగ్రవాదిని అంతం చేస్తామని చెప్పి అఫ్గానిస్థాన్‌పై దండెత్తింది. తాలిబన్‌ను ఓడించి, ఆ దేశాన్ని 'ప్రజాస్వామ్యం' చేసింది. కానీ ఇరవై ఏళ్ల తరువాత మళ్లీ తాలిబన్‌కే అఫ్గానిస్థాన్‌ను అప్పగించింది. 2003 లో బాగ్దాద్‌లో నరమేథాన్ని కోరుకునే ఆయుధాలు ఉన్నాయన్న సాకుతో ఇరాక్‌పై దాడులు చేసి సర్వం నాశనం చేసింది. లిబియా ప్రభుత్వం నుంచి లిబియన్లను రక్షిస్తున్నామని అబద్ధం చెప్పి 2011లో లిబియాపై దండెత్తింది. ఇక ఇరాన్ విషయంలో అమెరికా నిఘా సంస్థలు మార్చిలో ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమం చేపట్టడం లేదని నిర్ధారించాయి. గతంలో అణుకార్యక్రమంపై అమెరికా తదితర పాశ్చాత్య దేశాలతో ఒప్పందంలో సంతకం చేసినప్పుడు అణుకార్యక్రమాలపై ఇరాన్‌లో పరిశీలించడానికి ఇరాన్ ఒప్పుకుంది. కానీ ఆ ఒప్పందాన్ని ట్రంప్ రద్దు చేసేశారు. ఇరాన్ మళ్లీ అమెరికాతో చర్చలకు సమాయత్తమైంది. కానీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ సమయంలో దౌత్యాన్ని చెడగొట్టాడు. పశ్చిమాసియా సుస్థిరతపై, ప్రపంచ దేశాల మనుగడపై ఈ యుద్ధం తీవ్ర పరిణామాలు చూపిస్తోంది. ఉత్తర కొరియా తన అణ్వాయుధాలను ఏనాటికీ వదులుకోదు. ఇరాన్ పాలక వర్గం ఈ సంక్షోభంలో నిలబడగలిగితే అణు కార్యక్రమాన్ని మళ్లీ చేపడుతుంది. నెతన్యాహు అదుపు లేని సైనికవాదం తన స్వదేశంలో అధికారంపై పట్టు నిలుపుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఓ భాగం. ఇది పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర భద్రతా అగాధంలో పడేసింది. ఇజ్రాయెల్ యుద్ధాన్ని అమెరిక యుద్ధంగా ట్రంప్ మార్చేసి ఘోర విపత్తుగా అధ్వాన పరిస్థితిలోకి నెట్టేశారు. అయినా శాంతి దూతగా నోబెల్ బహుమతిని పొందాలని ఆకాంక్షించడం రొయ్యల మొలతాడు కట్టుకున్న పిల్లి రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. అమెరికా పాలక వర్గం తాజాగా ఆయన పేరును నోబెల్ బహుమతికి ప్రతిపాదించింది. అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డీకార్టర్ ఈ బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ నార్వేలోని నోబెల్ కమిటీకి లేఖను రాశారు. ఉక్రెయిన్‌కు చెందిన చట్టసభ సభ్యుడు ఒలెక్సాండర్ మెరెఝూకో కూడా ట్రంప్ పేరును నోబెల్‌కు ప్రతిపాదించారు. కానీ రష్యాఉక్రెయిన్ మధ్య ఇంకా దాడులు కొనసాగుతుండడంతో యుద్ధం ఆపడంలో ట్రంప్ విఫలమయ్యారని ఆ నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం నోబెల్ బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదించినా, ఇరాన్‌పై బంకర్ బస్టర్ బాంబులతో ట్రంప్ దాడులు చేయించడంతో విపక్షాల ఒత్తిడి మేరకు ఆ ప్రతిపాదనను పాక్ వెనక్కు తీసుకోక తప్పలేదు. గతంలోనూ 2018, 2020, 2021లోనూ ట్రంప్ పేరును కొంతమంది నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించారు. కానీ ఫలింలేదు. 'నాకు ఇప్పటికే నాలుగైదుసార్లు ఈ పురస్కారం రావాల్సింది. కానీ వాళ్లు నాకు ఇవ్వరు. కేవలం లిబరల్స్‌కు మాత్రమే ఇస్తారు'అని డెమొక్రటిక్ నేతలను ఉద్దేశిస్తూ ట్రంప్ ఇటీవల మీడియా ముందు అక్కసు వెళ్లగక్కడం తెలిసిందే. అధికారం లోకి రాగానే టారిఫ్‌ల వార్‌తో ప్రపంచ దేశాల వాణిజ్య సంబంధాలను ఛిన్నాభిన్నం చేసిన ట్రంప్ ఇప్పుడు రణదాహంతో పేట్రేగిపోతున్నా నోబెల్ శాంతి బహుమతిపై వ్యామోహం వీడకపోవడం విచిత్రమే.

# బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ..
# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..!



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరోమారు బీసీల గురించి చర్చను లేవనెత్తారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్న ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. అంతే కాకుండా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నామన్నారు. మేము ఒకవైపు కుల గణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

# కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ అధ్యక్ష ఎంపిక..
# ప్రభుత్వ విప్ సంచలన వ్యాఖ్యలు..!



**హైదరాబాద్, :** రాష్ట్ర రాజకీయాల్లో కొత్త వివాదానికి తెరలేపుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడి ఎంపికపై బీఆర్ఎస్, బీజేపీ మైత్రి మరోసారి బయటపడిందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక జరిగిందని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి "అవయవ దానం" చేసిందని వ్యాఖ్యానించారు. తాజాగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు లాంటి బలహీన వ్యక్తిని నియమించడం కూడా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సాయం చేసే వ్యూహం భాగమని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం కేసీఆర్ డైరెక్షన్‌లో జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ వర్గాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని బీర్ల ఐలయ్య విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు బండి సంజయ్ ను బీజేపీ అధ్యక్ష పదవి నుండి తప్పించడమూ, ఇప్పుడు మళ్లీ బీసీలకు కాకుండా అగ్రవర్ణాల నేతకు పదవి కట్టబెట్టడమూ దానికి ఉదాహరణలని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు లు ఢిల్లీలో అర్ధరాత్రి బీజేపీ నేతలతో సమావేశాలు జరిపి అగ్రవర్ణాల నేతను అధ్యక్షుడిగా నియమించేలా లాబీ చేసినట్లు బీర్ల ఐలయ్య ఆరోపించారు. ఈ చర్యలన్నీ బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఒప్పందాన్ని బలపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇక రాష్ట్ర బీజేపీ పార్టీలోని కీలక వ్యక్తి రాజసింగ్ కూడా బీజేపీకి రాజీనామా చేయడాన్ని బీర్ల ఐలయ్య ప్రస్తావించారు. ఇది బీజేపీ పార్టీ ఆత్మ స్థితిగతులపై ప్రజలకు సంకేతం ఇచ్చే విషయమని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో పోటీపై కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,:** త్వరలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాదిలోపు బీహార్ ఎన్నికలు ముగియనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇక అన్ని పార్టీలు కదనరంగంలోకి దిగాయి. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ప్రధానంగా యువత ఓట్లే కీలకం. దీంతో ఇప్పటికే యువ నేతలు తేజస్వి యాదవ్, కన్హయ్యకుమార్, ప్రశాంత్ కిషోర్ లాంటివాళ్లు పొలిటికల్ యుద్ధంలోకి దిగారు. తమ సత్తాను నిరూపించుకునేందుకు ప్రచారం నిర్వహిస్తున్నారు. తాజాగా లోక్ జనశక్తి పార్టీ నేత, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారు. ఒక జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను కూడా పోటీ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. కచ్చితంగా పోటీ చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఫైనల్‌గా పార్టీ నిర్ణయమే తుది నిర్ణయంగా చెప్పుకొచ్చారు. తనకైతే పోటీ చేయాలనే ఉందని.. చివరిగా పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలన్నారు. ప్రస్తుతం లోక్ జనశక్తి పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉంది. మోడీ కేబినెట్‌లో చిరాగ్ పాశ్వాన్ మంత్రిగా ఉన్నారు. మరోసారి అధికారం కోసం నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రయత్నాలు చేస్తోంది. ఇంకోవైపు ఆర్జేడీ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి కూడా అధికారం కోసం ప్రయత్నిస్తోంది. మరోవైపు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా తమకు అధికారం కట్టబడితే.. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు. బీహార్ ప్రజలు ఈసారి ఏ పార్టీకి అధికారం కట్టబెడతారో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

## అధిష్ఠానం ఇంకా రాష్ట్ర అధ్యక్షుడిని ఇంకా ప్రకటించలేదు

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై కొనసాగుతున్న ఉత్కంఠ నేపథ్యంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టతనిచ్చారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయంపై అనవసర చర్చలు, విమర్శలు అర్ధహీనమని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఒక కట్టర్ కేడర్‌తో కూడిన పార్టీ అని, రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో అధిష్ఠానం అన్ని అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందన్నారు బండి సంజయ్. అధికారం కోసం కాదు, దేశం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని. ఎవరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలన్నది అడగొచ్చు కానీ, నిర్ణయం మాత్రం అధిష్ఠానమే తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ తీర్పును గౌరవించకుండా, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేయడం సహించేది కాదు. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఇక, బీజేపీ బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వదని బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను బండి సంజయ్ ఖండించారు. "గతంలో నాకు, లక్ష్మణ్‌గారికి రాష్ట్ర అధ్యక్ష పదవిని ఇచ్చిన పార్టీ ఇదే బీజేపీ. బిఆర్ఎస్ వాళ్లు నిజంగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే, వారే బీసీలకు తమ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. "ఇక్కడ చంద్రబాబు నాయుడు ఎవరిని సూచించారన్నది సంబంధం లేదు. బీజేపీ ఏ నిర్ణయం తీసుకున్నా అది పార్టీ వ్యూహాల ప్రకారమే ఉంటుంది. ఎవరు డమ్మీలు కాదు.. ఎవరిని ఎక్కడ వినియోగించాలో పార్టీకి బాగా తెలుసు" అని స్పష్టం చేశారు.

# రైతు రాజయ్యేదెన్నడు?

రైతు లేనిదే రాజ్యం లేదు, అన్నదాతే దేశానికి వెన్నెముక. జై కిసాన్ అంటూ ఉపన్యాసాన్ని దంచికొట్టే పాలకుల తీరును చూస్తే 'మాటలు కోటలు దాటుతున్నాయి-చేతలే తంగేళ్లు దాటడం లేదు" అన్నట్టుగా ఉంది. నిజానికి రైతు శ్రమకు తగ్గ గుర్తింపు,గౌరవం ఇస్తు న్నామా?ఒక్కసారి పరిశీలిం చుకోవాల్సిన అవసరం ఉన్నది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వ్యవసాయ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది. కారణం, పాలకుల చేతగానితనం, నిర్లక్ష్యపు వైఖరి. అదేస్థాయిలో పారిశ్రామిక, సాంకేతిక, సేవారంగాలు వేగంగా అభివృద్ధి చెందుతు న్నాయి.



ఎందుకు? ఇందులో పెట్టుబడి దారుల ప్రయోజనాలు కూడా ముడిపడి ఉన్నాయి. జాతీయ స్థూల విలువ జోడింపు (జీవిఏ)లో వ్యవసాయం దాని అనుబంధ రంగాల వాటా బాగా తగ్గుతోంది. కృత్రిమ మేధ (ఏఐ)అన్ని రంగాల్లోనూ ప్రవేశించి ప్రగతి పరుగులు పెట్టిస్తుంటే వ్యవసాయ రంగం మాత్రం "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే"అన్న చందంగా కునారిల్లుతోంది. రైతు ఆత్మహత్యలను ఆపలేక పోవడం పాలకుల తీవ్రమైన వైఫల్యం. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్న సాగును బాగుచేయడం పక్కనపెడితే, కనీసం ఆత్మ హత్యలనైనా నివారించాలి కదా! ప్రభుత్వం పెట్టిన పథకాలను నమ్ముకుని చాలామంది వ్యవసాయం వైపు మరిలారు. కానీ ఇక్కడ పెట్టుబడి రెండింత లైతే దిగుబడి అంతకన్నా తక్కువగా ఉంటున్నది. ఇలాంటి పరిస్థితులను అధిగమించేలా వెన్నంటే ఉండాల్సిన ప్రభుత్వం పత్తకు కూడా లేదన్నది వాస్తవం. దీనికితోడు వ్యవసాయంపై పర్యవేక్షణ కూడా రోజురోజూకూ కొరవడుతోంది. ఈ సంవత్సరం వర్షాలు జోరుగా కురుస్తాయని, రుతుపవనాలు ముందే వస్తాయని వాతావరణ శాఖ చెప్పింది.అలానే జూన్ మొదట్లో తొలకరి మురిపించింది.ఆ తర్వాత జూన్ నెలాఖరు వస్తున్నా



ఆకాశం మేఘావృతమై ఉంటుందే కానీ వర్షాలు పడటం లేదు.తొలకరి వానలకు నాటిన పత్తి తదితర పంటల కోసం రైతులు నొసటిన చేయి పెట్టి ఆకాశం వైపు ఎదురుచూస్తున్న పరిస్థితి ఇన్నేండ్లయినా మారలేదు. అన్నదాతలకు ఎంతో ముఖ్యమైన కాలమిది. తొలకరి వానలకు ముందుగా నాలుగుసార్లు దుక్కి దున్ని విత్తనాలు నాటుతాడు. మొక్క మొలకెత్తింది మొదలు దాన్ని పసి బిడ్డను చూసినట్లు అపురూపంగా చూసుకుంటాడు. కలుపుతీస్తాడు, మందులు వేస్తాడు. పంట చేతికందే సరికి అతివృష్టో లేదా అనావృష్టో ఆ పైరు ఎండిపోవడమో, కొట్టుక పోవడమో జరుగుతుంది. విత్తనాల ఖర్చులు కూడా తిరిగి రాని దయనీయ స్థితిలో రైతు ఉంటాడు. అలాంటి సమయంలో నిరాశ నిస్పృహకు లోనై, చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని మదనపడు తుంటాడు. ఈ సమయంలో ప్రభుత్వం గనుక ఆదుకుంటే ఏ సమస్య ఉండదు. రైతు కుటుంబం బాగుపడుతుంది. కానీ ప్రకృతి వైపరీత్యాలకు పాలకులు బాధ్యత వహించడం లేదు. ఏదైనా చేద్దామనుకున్నా కంటితుడుపు సాయం ప్రకటిస్తారు. రైతు పూర్తికాలం వ్యవసాయం రంగంలో బతకాలంటే ఇది ఏ మాత్రం

సరిపోదు. వ్యవసాయం అంటే పండినా, పండక పోయినా రైతు నిరాశ చెందకుండా ముందుకు సాగే పరిస్థితి రావాలి. తరతరాలుగా చూస్తున్నా పాలకుల్లో వారిని బాగుపరిచే ఆలోచన రావడం లేదు. మన దేశంలో సాగు రంగంలో దండుగ! పండుగ రెండూ ఉంటాయి. ఈ రంగంలో ఒక యేడు పండితే? మరో యేడు పండదు.అయినా పండలేదని రైతు కాడి,మేడి వదిలేస్తే.. అందరికీ ఆహారం ఎలా?.ప్రకఅతి విపత్తులకు తోడు పాలకుల ఉదాసీనత, వ్యాపా(దళా)రుల దోపిడీ, నాసిరకం విత్తనాలు, నకిలీ పురుగుమందులు, నాణ్యతలేని ఎరువులు ఇలా అనేక విధాలుగా అష్ట కష్టాలైనా అనుభవిస్తూ, అధిగమిస్తూ పంట పండిస్తారు రైతులు. చివరకు పండిన పంట అమ్ముకునే నాటికి గిట్టుబాటు ఉండదు. అయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు ప్రకృతి మీద భారమేసి మళ్లీ సాగు మొదలుపెడతాడు. ఇందు లో అన్నదాతకు సహకరించేది అంతో ఇంతోఉందంటే అది ప్రకృతి తప్ప ప్రభుత్వం కాదు! అందుకే రైతుల పట్ల పాలకుల బాధ్యత పెరగాలి. దేశంలో సాగు రంగాన్ని తరతరా లుగా పట్టిపీడి స్తున్న ఆత్మహత్యల సామాజిక రుగ్మతను తరిమే యాలి. సాగులో నష్టాలు వచ్చినా, వారికి ఆర్థిక సహాయం అందించాలి. అన్న దాతల కుటుం బాల్ని కాపాడు కోవాలి.అప్పుడే రైతు రాజవుతాడు. అప్పటివరకు తన చేలో ఒక కూలీగానే ఉంటాడన్న సంగతి పాలకులు

# వికసిత భారత్ ఆవిష్కరణ ఎలా?



భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిం చాలనేది అందరి సంకల్పం. అదే అంతిమ లక్ష్యం. 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో మన దేశం ఎన్నో విజయాలను సాధించింది. ఎన్నో మైలురాళ్లను నెలకొల్పింది. అదే సమయంలో నేటికీ మన దేశం అనేక రంగాల్లో వెనుకబడి ఉంది. ఎన్నో లోటుపాట్లున్నాయి. మనకంటే చిన్న దేశాల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. సమూల మార్పులతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికతోనే దేశం పురోగమిస్తుంది. దేశ స్థూల జాతీయోత్పత్తి 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరి.. మనదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందు ఉన్నాయి. అయితే ఈ దేశం ఈ ఘనత సాధించినప్పటికీ ఇంకా 24 కోట్ల మంది పేదరికంలోనే ఉన్నారు.. 11.8 శాతం మందికి పౌష్టికాహారం అందడం లేదు. 11.3 శాతం మందికి తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు అందు బాటులో లేవు. 13.9 శాతం జనాభాకు వంటగ్యాస్ అందు బాటులో లేదు. 13.6 శాతం మందికి ఇళ్లు లేవు. పేదలకు వైద్యసేవలు పెనుభారంగా మారాయి. ప్రజలు తమ 10 శాతం ఆదాయాన్ని వైద్యపరంగా వెచ్చించే దుస్థితి దేశంలో ఉంది. విద్య సైతం వ్యాపారంగా మారింది.

### నిరుద్యోగం ఓ పెనుభూతం

దేశానికి అతిపెద్ద సమస్యగా, దీర్ఘకాలిక ఆర్థిక సవాలుగా నిరుద్యోగం ఉంది. ఇది ఆదాయం, వృద్ధి, జీవన నాణ్యతను ప్రభావితం చేస్తోంది. పనిచేయడానికి సిద్ధంగా ఉన్నవారికి ఉద్యోగాలు లభించకపోవడం ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రస్తుత నిరుద్యోగిత రేటు 4.9 శాతంగా ఉంది. 15 నుంచి 29 సంవత్సరాల యువతలో 17 శాతం మందికి ఎలాంటి ఉద్యోగాలు లేవు.. చైనా, జపాన్, మలేసియా, సింగపూర్ వంటి దేశాలు ఉపాధి కల్పనకు పెద్దపీట వేయడం వల్ల అక్కడ నిరుద్యోగం సమస్య కాలేదు.. చైనాలో బాలలకు ఆరో ఏట నుంచే ఉపాధి ఆధారిత విద్యాబోధన చేపట్టడం ద్వారా ప్రపంచదేశాలకు మార్గదర్శకంగా ఉంది. మన దేశంలో ఇప్పటికీ పాలకులు ఈ వైపుగా దృష్టి సారించడం లేదు.. డిగ్రీ తర్వాతే ఉద్యోగం అనే భావనే దేశంలో ఉంది. సింగపూర్, మలేసియా దేశాలకు ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు వరంగా మారాయి. 80 శాతం ఉపాధి వాటి ద్వారానే కలుగు తోంది. నైపుణ్యాభివృద్ధి ప్రతీ విద్యార్థి అవసరంగా గుర్తించే ప్రక్రియను ఇంకా మన దేశంలో చేపట్టనేలేదు.

### ఉద్యోగాల భర్తీ ఎలా సాధ్యమంటే..?

మన రాష్ట్రంలో, మన దేశంలో ప్రధాన సమస్య నిరుద్యోగం. ఈ ఆర్థిక సామాజిక సమస్యని పరిష్కరించాలంటే ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని చేపట్టాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగుల్లో ఇంతవరకు కేవలం పదకొండు వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చింది. ఇప్పటికీ ఇంకా రెండు లక్షల ఉద్యోగాలకు పైగా ఖాళీలు ఉన్నాయి.. అయిదేళ్లలో మొత్తం అయిదు లక్షల ఉద్యోగాల కల్పన చేయవచ్చు. రెండు లక్షల మంది ఉద్యోగులు పదవీ విరమణ అవుతారు.. ఈ ఖాళీలను గానీ పూరించగలిగితే, మిగిలిన ఒక లక్ష ఉద్యోగాలు కల్పించడం సమస్య కాదు. ప్రైవేటు రంగంలో పది లక్షల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఇలా మొత్తం పదిహేను లక్షల ఉద్యోగ కల్పన చేయాలి. ప్రస్తుతం మన దేశంలో ప్రతి వెయ్యి మందిలో పదిహేను మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది. దీన్ని ముప్పైకి పెంచితే నిరుద్యోగ సమస్య సులభంగా తీరుతుంది.

### మౌలిక వసతుల లోపం..

మౌలిక వసతుల లేమితో దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 18 శాతం గ్రామాలకు ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేదు. ప్రజా రవాణా సౌలభ్యం 68 శాతం మందికే అందు బాటులో ఉంది. మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు ఆసుపత్రులు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు.. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్నా ఓడ రేవులు అక్కడక్కడే ఉన్నాయి. వైమానిక రంగంలోనూ వెనకబాటు కనిపిస్తోంది. అమెరికాలో 5170 విమానాశ్రయాలు ఉంటే మన దేశంలో 487 మాత్రమే ఉన్నాయి. దేశమంతటా తాతల కాలం నాటి రైల్వే లైన్లే ఇప్పటికీ ఉన్నాయి. కొత్త రైళ్ల నిర్మాణం అరుదుగా మారింది. స్టేషన్లను నవీకరిస్తూ మార్గాల విస్తరణను విస్మరిస్తున్నారు. దేశంలోని సహజ వనరుల వినియోగం అతి తక్కువగా ఉంది.

### వ్యవసాయ, అనుబంధ రంగాల్లో...

వ్యవసాయం దేశానికి జీవనాడిగా ఉన్నా అది పెను సవాళ్లు ఎదుర్కొంటోంది. ఆహార భద్రతను కల్పించే అన్నదాతలకు భరోసా లేదు. పెట్టుబడులకు అనుగుణంగా రాబడులు లేవు. రెట్టింపు ఆదాయం కల్పిస్తామని పాలకులు చెబుతున్నా కనీస ఆదాయం కలగానే ఉంది. మార్కెటింగ్ విధానం లోపభూయిష్టంగా మారింది. రైతుకు, వినియోగదారులకు మధ్య దళారీ వ్యవస్థ ప్రబలంగా పాతుకుపోయింది. పశుపోషణ, మత్స్య రంగం వంటివి ప్రగతికి దూరంగా ఉన్నాయి.

### ముందడుగు ఎలా?

2047 నాటికి అగ్రగామి దేశంగా అవతరించాలంటే సమూల మార్పులతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికతోనే దేశం పురోగమిస్తుంది. దేశవ్యాప్తంగా ఉచిత విద్య, వైద్యం అందించాలి. చిన్ననాటి నుంచే శిక్షణ, నైపుణ్యాల అవపోసన ద్వారా మానవ వనరుల సత్వర వినియోగంతో నిరుద్యోగ నివారణకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలను కల్పించాలి. మౌలిక సదుపాయాలను ఏకీకృతం చేయడం, సామాజిక సంక్షేమ పథకాలను విస్తరించడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం, సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం వంటివి లక్ష్యాలు కావాలి. ప్రస్తుత విధానాలు కొనసాగితే వికసిత భారత్ లక్ష్యాలు చేరడం అసాధ్యమే.

# బనకచర్ల పాపం..ఎవరిది?



నీళ్లు, నిధులు, నియామకాల కోసం.. కోట్లాడి ఎన్నో త్యాగాలు, వేలమంది యువకుల ప్రాణ త్యాగాలతో స్వరాష్ట్రంలో అవి తెచ్చుకుందామనుకుందాం. కానీ రాష్ట్రం ఏర్పాటయ్యాక సరిగ్గా పదేళ్లకే మళ్లీ అదే నీటి కోసం తెలంగాణ ప్రజల గుండె వెచ్చవుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం చేపట్టాలనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి గోదావరి మీద ఆధిక్యత గల్లంతవుతుంది. గోదావరిపై భవిష్యత్తులో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా పోతుంది. ఇది కేవలం ఒక నీటి ప్రాజెక్టు కాదు, తెలంగాణ భవిష్యత్ సాగుకు చిరకాల గాయం. బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఇది కేవలం ఓ హెడ్ రెగ్యులేటర్ పేరు కాదు.. ఇది గోదావరి నీటిని దోచుకునేందుకు రూపొందించిన ఓ రాష్ట్ర వ్యూహం. ఆ ప్రభుత్వం గోదావరి జలాల్ని పోలవరం ప్రాజెక్టు ద్వారా బొల్లపల్లి రిజర్వాయర్‌కి తరలించి, అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం ప్రాంతాలకు మళ్లించి అక్కడి కరువు సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### పునాది వేసింది కేసీఆరే...

ఆంధ్రప్రదేశ్ రూ. 84,000 కోట్లతో చేపట్టబోయే బనకచర్లకు పునాది వేసింది కేసీఆర్, హరీశ్ రావేనని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు.. గోదావరి, కృష్ణా నదీ జలాలకు సంబంధించి 2016 ఫిబ్రవరి 21న ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నీటి పారుదల శాఖ మంత్రులు పాల్గొన్నారు. అయితే ఆ సమావేశం మినిట్స్‌కు సంబంధించి ఎనిమిది పేజీల్లోని ఆరో పేజీలో 'గోదావరి నుంచి ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. కృష్ణా బేసిన్ మీద నిర్మించాల్సిన ప్రాజెక్టులకు వెయ్యి టీఎంసీలు అవసరం.. గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు గోదావరి జలాలను తరలించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు' అని కేసీఆర్ ప్రతిపాదించిన విషయం బయటకు తెలిసింది. ఆ సమావేశంలో జరిగిన నిర్ణయం మేరకే ఇప్పుడు బనకచర్లను ఏపీ సీఎం చంద్రబాబు ముందుకు తెస్తున్నట్లు అర్థమవుతుంది. అంతేకాకుండా 2019లో జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాకా.. 2019లో ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రగతిభవన్‌లో సమా వేశమై ' రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు తాను పెద్దన్నగా సహకరిస్తాన'ని కేసీఆర్ హామీ ఇచ్చారు.

### మా ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వండి!

కేసీఆర్ చెప్పడం వల్లే చంద్రబాబు బనకచర్ల చేపట్టారని, కానీ, గోదావరి బేసిన్‌లో తెలంగాణకు 968 టీఎంసీలు, ఏపీకి 518 టీఎంసీల కేటాయింపులు మాత్రమే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టి వాడుకున్నాక మిగిలిన నీళ్లు కిందకు పోతే అవి వారు తీసుకుంటే ఎవ్వరికి అభ్యంతరం లేదు.. కానీ ఆ ప్రభుత్వం సమ్మక్కసాగర్, సీతరామ సాగర్‌తో పాటు గోదావరిలోని అన్ని ప్రాజెక్టులకు అభ్యంతరాలు చెబుతూ అనుమతులు రాకుండా చేస్తున్నది. అందుకే గోదావరిపై తెలంగాణ కట్టిన ప్రాజెక్టులకు 968 టీఎంసీలు వాడుకో వడానికి ముందుగా అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. "రాష్ట్రానికి కేసీఆర్ చేసిన ద్రోహం వల్ల ఏపీకి నీళ్లు వరదలెక్క వస్తున్నయ్.. మేడిగడ్డ కూలిపోయింది. సుందిళ్ల అక్కరకు రాలే.. అన్నారం గురించి చెప్పాల్సిన పనేలేదు. అవే సక్కగుంటే ఆ నీళ్లు ఎత్తిపోసుకునేటోళ్లం. అప్పుడు ఏపీకి నీళ్లు వస్తుండెనో, రాకుండెనో తెలుస్తుండే" అని సీఎం అంటున్న మాటలు వాస్తవమే కదా! కృష్ణా జలాల్లో 555 టీఎంసీలు, గోదావరిలో 1000 టీఎంసీల నీటిని వాడుకునేందుకు తెలంగాణకు ఎన్ఓసీ ఇస్తే మీ ప్రాజెక్టులపై మా తెలంగాణకు ఎలాంటి అభ్యంతరం లేదు. అలా కానీ పక్షంలో "బనకచర్లను ఎలా అడ్డుకోవాలో మాకు తెలుస"ని ఏపీ సీఎంను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్న మాటలను ఆషామాషీగా తీసుకోవద్దు. అందుకే ఈ విషయంలో రాష్ట్ర ప్రజలందరూ పార్టీలకు అతీతంగా రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలబడాలి.

### ఉద్యమం తప్పదా?

బనకచర్ల ప్రాజెక్టు అనేది కేవలం నీటి అంశం కాదు. ఇది తెలంగాణ జీవన స్థితిగతులపై రాజకీయ దాడి. ఇది ఓ రాజకీయ వివాదం కాదు. ఇది జీవన ప్రశ్న, కాళేశ్వరం కదలి వేళ్లలోకి పోయినా, బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లను తరలిస్తే తెలంగాణ పంటలు, జీవితాలు ఎండిపోతాయి. నీటి కోసం ఉద్యమించిన తెలంగాణ.. మళ్లీ నీటి కోసమే ఉద్యమించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. తెలంగాణ ఉద్యమంలో గోదావరి తీరంలో వేలమంది యువకులు, రైతులు "మా నీళ్లు మా వంటిల్లు దాటి పోకూడదు" అని ప్రాణాలిచ్చారు. ఇప్పుడు అదే గోదావరి నీటిని ఎత్తిపోసి, తెలంగాణ గుండెని ఎండబెట్టడాన్ని చూస్తూ ఊరుకుంటే.. అది మన అమరవీరుల త్యాగానికి విరుద్ధం. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రేపటి తెలంగాణ ఎండిపోయిన ఎడారి భూమిగానే మిగిలిపోతుంది.

# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు





మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళు కావస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. గత ఏడాదిలో తమన్నా నటించిన ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో కొన్ని ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు కాగా, మరికొన్ని ముఖ్య పాత్రల్లో నటించిన సినిమాలు కావడం విశేషం. ఇక ఈ ఏడాదిలో ఇప్పటికే తమన్నా ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో శివసత్తు పాత్రలో నటించి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. రైడ్ 2 సినిమాలోనూ తమన్నా కన్నుల విందు చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈమె హిందీలో ఎక్కువ సినిమాలు చేస్తుంది. తెలుగులో ఈమె ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. వచ్చే ఏడాదిలో అయినా ఈమె తెలుగు సినిమాలు ఉంటాయేమో చూడాలి.






# ఛాన్సు లేకపోయినా శ్రీలీల అదే క్రేజ్!



'గుంటూరు కారం' తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన 'రాబిన్ హుడ్' తో వైఫల్యం తప్పలేదు. గుంటూరు కారం తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన రాబిన్ హుడ్ తో వైఫల్యం తప్పలేదు. పుష్ప-2 లో కిసిక్ పాటతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. ఈ క్రేజ్ తోనే అమ్మడు టాలీవుడ్ లో ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుంది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినా క్రేజీ బ్యూటీ వైరల్ అవుతుందంటే కారణం కిసిక్ సాంగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మాస్ జాతర, ఉస్తాద్ భగంత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు మినహా కొత్త అవకాశాలు అమ్మడికి రాలేదు. వచ్చిన అవకాశాలను కాదనుకుంటుంది. అయితే అమ్మడు మనసంతా బాలీవుడ్ పై ఉంది. ఇప్ప టికే అక్కడ కొన్ని సినిమాలకు కమిట్ అయింది. ఆషికి-3 సహా మరో చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని కథలు విన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి సొంత భాషలో వచ్చిన అంటే సరైన కారణం మాత్రం బయటకు రాలేదు. డేట్లు సర్దుబాటు కాక వదులుకున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుంటే శ్రీలీల తల్లి బాలీ వుడ్ సినిమాలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తుందనే వార్త వినిపిస్తుంది. తెలుగు కంటే ఇతర భాషలే ఉత్త మంగా మామ్ భావిస్తోందట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. సాధారణంగా ఓ నటి సొంత భాషలో వస్తోన్న అవకాశాలు వదిలేసి ఇతర భాషలకు వెళ్తే నెగిటివిటీ స్ప్రెడ్ అవుతుంది. కానీ శ్రీలీల విషయంలో ఎలాంటి నెగిటిటీ తెరపైకి రాలేదు. ఆరకంగా శ్రీలీలకు పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే.

# సమంత, అనుష్క ప్రయాణం ఒకేలా!



అనుష్క ఇమేజ్కి అవకాశాలు రాకపోవడం ఏంటి? అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. తర్వాత అనుష్క సినిమాల వేగం తగ్గిన సంగతి తెలిసిందే. నిశబ్దం,మిస్ పొలిశెట్టి మిస్టర్ పొలిశెట్టిలో నటించింది. ఆ రెండు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ప్రస్తుతం ఘాటీలో నటిస్తోంది. మాలీవుడ్ లో కత్నార్ సినిమాతో ఎంట్రీ ఇస్తుంది. అనుష్క చేతిలో ఈ రెండు సినిమాలు మినిహా కొత్త ప్రాజెక్ట్ లు ఏవి లేవు. మరి అనుష్క అవకాశాలు రాక చేయలేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అంటే అందులో రెండవదే ఖాయం చేసుకోవాలి. అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. అనుష్క కోసమే కథలు పట్టుకుని దర్శకులు సిద్ధంగా ఉన్నారు. కానీ అనుష్కనే సిద్ధంగా లేక బాగా నచ్చిన స్క్రిప్ట్ లు మినహా చేయడం లేదు. సరిగ్గా ఇదే పరిస్థితుల్లో సమంత కూడా కనిపిస్తుంది. ఖుషీ తర్వాత సమంత సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా నుంచి తిరిగొచ్చిన తర్వాత నిర్మాతగా మారింది. ఇప్పటికే శుభం అనే సినిమా కూడా రిలీజ్ చేసింది. అలాగే మా ఇంటి బంగారం అనే చిత్రం చేస్తుంది. అలాగే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సమంత ఏ కారణంగా సినిమాలు చేయలేదు? అన్న చర్చ మొదలైంది. అవకాశాలు రాక చేయడం లేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అన్న డిస్కషన్ మధ్య సమంతకు అవకాశాలు రాక పోవడం ఏంటి? కో అంటే కోటి మంది నిర్మాతలు ఆమెతో వచ్చి సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నది మెజార్టీ వర్గం మాట. సమంత సీరియస్ గా దృష్టి పెడితే అవకాశాలు రాకుండా ఉంటాయా? అని అంటున్నారు. అనారోగ్య పరంగా తాను ఎదుర్కున్న పరిస్థితుల కారణంగానే సమంత సినిమాలపై దృష్టి పెట్టలేదు అన్న వాదనా తెరపైకి వస్తోంది.

# బీచ్‌లు సిస్టర్స్ ముద్దు రచ్చ రచ్చ

టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా కాజల్ సినిమాలు తగ్గాయి, కానీ ఆమెకు ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత కూడా ముందులా నటించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో ఆమెకు మునుపటి మాదిరిగా సినిమా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి ఉన్న గౌరవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్లర్లేదు. హీరోయిన్‌గా కాజల్ చేసిన ఎన్నో సినిమాలు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచాయి. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ అనే విషయం తెల్సిందే. ఇటీవల మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప' సినిమాలోనూ అత్యంత కీలకమైన పార్వతిదేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో లీడ్ రోల్స్ కాకుండా ఇలా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ వస్తున్న కాజల్ అగర్వాల్ ఛాన్స్ లభిస్తే లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించేందుకు, యాక్షన్ సీన్స్ కు కూడా రెడీ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పటికీ అదే అందం, అదే ఫిజిక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. తాజాగా మరోసారి కాజల్ అగర్వాల్ ఫోటోలు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నాయి. ఈసారి ఆమె సిస్టర్ నిషా అగర్వాల్‌తో ఉన్న ఫోటోలు కావడంతో పాటు బీచ్‌లో బికినీలో ఉండటంతో మరింతగా చూపు ఆకర్షిస్తున్నాయి. కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ట్రిప్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రిప్‌లో తీసుకున్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా నిషా అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కాజల్ అగర్వాల్‌కి బీచ్‌లో కూర్చుని ముద్దు పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు సిస్టర్స్ బీచ్‌లో బికినీలో ఉన్నారు. సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో బికినీలో ఉంటే చూపు తిప్పడం కష్టం. అలాంటిది ఇద్దరు సిస్టర్స్ బికినీలో ఉండటంతో చూపు తిప్పలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ మాత్రమే కాకుండా నిషా అగర్వాల్ కూడా చాలా అందంగా ఉందని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి. సముద్రంలో వీరిద్దరూ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ కావడంతో నిషా అగర్వాల్‌కి అదృష్టం కలిసి రాలేదు కానీ, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం దక్కి ఉంటే తప్పకుండా పెద్ద హీరోయిన్‌గా పేరు దక్కించుకుని ఉండేది అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిషా అగర్వాల్ పలు సినిమాల్లో నటించినప్పటికీ లక్ కలిసి రాకపోవడంతో హిట్ పడలేదు. దాంతో అక్క కాజల్ కంటే ముందే పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలో స్థిర పడింది. ఇప్పుడు చెల్లితో పాటు అక్క కాజల్ అగర్వాల్ కూడా సంసార జీవితంలో స్థిర పడింది. వీరిని ఇలా చూసిన వారు చాలా మంది ఇద్దరు కలిసి ఏదైనా ఒక సినిమాలో నటిస్తే బాగుండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.





# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!





సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యూనరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కాస్త హిట్ ఫాంలో ఉన్న హీరోయిన్స్ ఐతే 5, 6 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. ఎలాగు తీసేది పాన్ ఇండియా సినిమా కాబట్టు బడ్జెట్ 200, 300 కోట్లు పెడుతున్నప్పుడు హీరోయిన్స్ అడిగిన రెమ్యునరేషన్ ఇచ్చేందుకు నిర్మాతలు సైతం ఓకే అనేస్తున్నారు. రుక్మిణి వసంత్ మాత్రం తెలుగులో ఎన్టీఆర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. మరి ఈ సినిమా అమ్మడికి ఏ రేంజ్ క్రేజ్ తెస్తుందో చూడాలి. ఎన్టీఆర్ సినిమా చేస్తుంది కాబట్టి ఆ తర్వాత అమ్మడికి తెలుగులో వరుస స్టార్ ఛాన్స్ లు వస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# ఐటం పాట కోసం కరీనా కపూర్ ని ట్రై చేస్తున్నారా?






ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ నత్త నడకన సాగిన షూటింగ్ ఇప్పుడు పరుగులు పెడుతోంది. చక్కా చకా షూటింగ్ పూర్తిచేసే పనిలో పడ్డారు. జులై తొలి వారంలో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అందులో ప్రభాస్ కూడా పాల్గొంటాడు. అది పూర్తయితే చిత్రీకరణ దాదాపు పూర్తయినట్లే. అటుపై పాటల చిత్రీకరణ మొద లవుతుంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటం సాంగ్ కూడా ఉంది. ప్రభాస్ మాస్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఆ పాటను డిజైన్ చేస్తున్నారు. తొలుత ఈ పాట కోసం థమన్ ఓ బాలీవుడ్ సినిమా గీతాన్ని రీమిక్స్ చేయాలని భావించాడు. కానీ తర్వాత ఆలోచన విరమించకుని ఓ ఫ్రెష్ సాంగ్ తోనే రావాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలోనే ఆ పాటలో ఐటం భాగమా లేడీ సూపర్ స్టార్ నయనతార అయితే బాగుంటుందనుకున్నారు. ఆమెను ఆప్రోచ్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే నయన్ ఆ పాటలో నటించడానికి అంగీకరించలేదని తేలింది. ఆ తర్వాత మళ్లీ ఐటం సాగ్ చర్చ రాలేదు. ప్రభాస్ పౌజీ షూటింగ్ లో బిజీగా ఉండం..రాజాసాబ్ హెల్డ్ లో పడటంతో ఎలాంటి చర్చ రాలేదు. తాజాగా షూట్ ప్రారంభమైన నేపథ్యంలో మళ్లీ ఐటం పాట లో హీరోయిన్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇండస్ట్రీలో మళ్లీ వాడి వేడి చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో మారుతి ఏకంగా బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ కోసమే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఓ ఏజెన్సీ ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. మరి ఈ ఆఫర్ విషయంలో కరీనా ఎలా స్పందిస్తుందో చూడాలి. కరీనా కపూర్ బాలీవుడ్ లో పెద్ద హీరోయిన్. తనకంటూ ఓ ఇమేజ్ ఉంది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కరీనా ఐటం పాటలకు ఒప్పు కుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# క్యూటీ ఫూల్ సైడ్ స్పెషల్ ట్రీట్



క్యూట్ లుక్స్ తో కుర్రకారు హృదయాలను గెలుచుకున్న యంగ్ బ్యూటీ త్రిధా చౌదరి. హిందీ, బెంగాలీ, తెలుగు చిత్రాలలో నటిస్తున్న ఈ భామ ఆశ్రమ్ వెబ్ సిరీస్ లో వేడెక్కించే పెర్ఫామెన్సెస్ తో మతులు చెడగొట్టింది. త్రిధా ఈ సిరీస్ లో రెచ్చిపోయి బోల్డ్ సన్నివేశాల్లో నటించింది. ఇప్పటికే అరడజను పైగా వెబ్ సిరీస్ లలో నటించి తన ప్రతిభను నిరూపించింది. సినిమాల పరంగాను బోల్డ్ కంటెంట్ కి అభ్యంతరం చెప్పని భామగా గుర్తింపు పొందింది. మరోవైపు త్రిధా వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఈ క్యూటీ గ్లామర్ ఎలివేషన్ కి ఎంతమాత్రం అభ్యంతరం చెప్పదు. తాజా ఫోటోషూట్ లో త్రిధా ఫూల్ సైడ్ అర్ధనగ్నంగా కనిపించింది. కొలనులో ఈదేందుకు సిద్ధమైన త్రిధా థై సొగసులను ఆవిష్కరిస్తూ కొంటెగా ఫోజులిచ్చింది. అయితే స్విమ్ చేయడానికి వెళుతూ ఇలాంటి ఫుల్ హ్యాండ్ డ్రెస్ తొడుక్కోవడం ఆశ్చర్యపరుస్తోంది. గాజు గ్లాసు, అందులో పానీయం, నిమ్మకాయ ఈ కాంబినేషన్ ఏమిటో కూడా అభిమానులకు అర్థం కావడం లేదు. త్రిధా ఒక్క మాట కూడా మాట్లాడకుండా కోటి భావనలు మదిలో మెదిలేలా అందమైన లుక్కుతో కట్టి పడేస్తోంది. అదే సమయంలో క్యూటీ .. హాటీ .. లవ్ లీ అంటూ యూత్ కోరస్ పాడుతూ త్రిధానే తథేకంగా వీక్షిస్తున్నారు. ప్రస్తుతం త్రిధా ఏ సినిమాలో నటిస్తోందో వెల్లడించలేదు. తదుపరి ప్రాజెక్టులపై అప్ డేట్ ఇస్తుందేమో చూడాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499